ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం★ ★

Regd. A-388.

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 26-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 25 అంగుళాల వరకు కాలం అంగుళానికి	4-00
కంట్రాక్టు 100 అంగుళాల 12 నెలలకు	„ 3-00
కంపెనీలు పెండర్లు, కొటేషన్లు	„ 3-00
కంపెనీ అర్థవార్షిక వ్యాపారాలు	„ 4-00

సంపుటి 4 : సంచిక 18 * సికిందరాబాద్ 19-10-1963 శనివారం * 6 పేజీలు: 7 నయా పైసలు

మాక్మిలన్ స్థానే బ్రిటన్ నూతన ప్రధానిగా లార్డ్ హోమ్

లండన్, అక్టోబర్ 18 (ఎ. పి.)

హెరాల్డ్ మాక్మిలన్ స్థానే బ్రిటన్ ప్రధానమంత్రి పదవిని చేపట్టవలసిందిగా రాణి ఎలిజబెత్ నేడు విదేశాంగమంత్రి లార్డు హోమ్‌ను కోరారు.

గత 68 సంవత్సరముల కాలంలో ప్రభువు (లార్డ్) బిరుదాంకితులను ప్రభుత్వాధి పత్తిగా చేయడానికి దే ప్రథమం 1895-1902 సంవత్సరాల మధ్య కాలంలో సాలిస్‌బరీ ప్రభువు బ్రిటన్ ప్రభుత్వ నాయకుడుగా వ్యవహరించారు.

ఇటీవల శస్త్రచికిత్సల అనంతరం అనారోగ్యంతో విశ్రాంతి గైకొంటూ క్రమంగా కోలుకుంటున్న మాక్మిలన్ నుండి ప్రధాని పదవికి రాజీనామా అందిన రెండుగంటల వేవటిలోగానే రాణి ఎలిజబెత్ లార్డు హోమ్‌ను బకింగ్ హోమ్ కొరకు పిలిచి పంపారు.

ప్రధాని పదవికి విరమించమన్నట్లుగా ఈ నెల 10వ తేదీన మాక్మిలన్ ప్రకటించిన నప్పటినుండి ప్రభుత్వ నాయకత్వంకోసం అధికార పక్షమైన కన్సర్వేటివ్ పార్టీలో కొనసాగుతున్న కుమ్ములాట పోటీ అధికార ప్రకటనతో ముగిసింది.

అధికార ప్రకటన

బ్రిటిష్ ప్రధాని అధికార నివాసమైన డౌనింగ్ స్ట్రీట్‌లోని 10వ నంబరు గృహ ప్రాంగణంలో పోటీ మధ్యాహ్నం లార్డు హోమ్ మంత్రిత్వ విభాగాలకు అధికారికంగా నిర్ణయాన్ని వెల్లడించారు.

"నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాణి ఎలిజబెత్ నన్ను కోరారు. ఈరోజంతా ఈ వ్యవహారంపై సహచరులతో సమాలోచనలలోనే నేను గడపవలసి ఉన్నది ఈ గురుతర బాధ్యత నాపై ఉంచడం నాకు మహత్తరమైన గౌరవంగా భావించుకొంటున్నాను ఇప్పుడిక నేను నా కార్యక్రమానికి ఉపక్రమించవలసి ఉన్నది అంటూ లార్డ్ హోమ్‌లోపలికి వెళ్ళిపోయారు భారత ప్రమాణిక కాలం ప్రకారం పోటీ రాత్రి 1.30 గంటలకు మూతన ప్రధాని లార్డ్ హోమ్ పేలివిజన్‌లో ప్రసంగిస్తారు.

బట్లర్‌కు నిరాశ

మాతన ప్రధానిగా బట్లర్ నియుక్తుడు కావడం మాక్మిలన్ క్రింద ఉప ప్రధానిగా పనిచేసిన బట్లర్ కు తీవ్ర నిరాశ కలిగించింది.

అయితే పదవీవిరమణచేసిన మాక్మిలన్ లార్డ్ హోమ్‌ను అభిమానించారు. తన రాజీనామా లేఖ అందిన మీదటనే సంప్రదించే నిమిత్తం అనుమతి నుంచి వచ్చిన రాణి ఎలిజబెత్‌కు మాక్మిలన్ తన అభిప్రాయాన్ని చెప్పారు. ఆ మీదటనే ఆమె లార్డుహోమ్‌ను బకింగ్ హోమ్ కొరకాని పిలవనంపారు

మాక్మిలన్ మంత్రివర్గానికి చెందిన 20మందిలో అధిక సంఖ్యాకులు లార్డు హోమ్ నాయకత్వాన పనిచేయడానికి నిరాకరించడం సంభవమని అధికార వర్గాలకి తన్నిహితులైనవారిద్వారా తెలుస్తున్నది.

బట్లర్ అనుయాయులు కామన్స్ సభలో కూడా రభస చేయవచ్చునని కన్సర్వేటివ్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడొకరు తెలిపారు.

రాజ్యాంగ సంబంధమైన ప్రశ్నలు కొన్ని ఉత్పన్నమైతున్నాయి. "లార్డ్ హోమ్‌కన్న బిరుదు త్యజించి కామన్స్ సభ్యత్వానికి పోటీ చేస్తారా, లేక ఇటీవల వెలికొన్న సంప్రదాయాన్ని ధిక్కరించి లార్డ్ బిరుదుతోనే వ్యవహరిస్తారా అనేది ఒక ముఖ్య ప్రశ్న"

లార్డ్ బిరుదు ఉన్నంత మాత్రాన ప్రధాని కారాదనే నిషేధమేమీ రాజ్యాంగంలో లేదు కాని ఎగువ సభకు చెందిన లార్డ్‌గా ఆయనకు కామన్స్ సభలోకి ప్రవేశం ఉండదు.

ప్రధానమంత్రి పదవిని చేపట్టే వ్యక్తి కామన్స్ సభ సభ్యుడై ఉండాలనే విధంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారి అనుదిన ప్రశ్నలకు సభలో సమాధానమిచ్చే అవకాశం ఉండాలనేది ఇటీవల ప్రకటనలో సంప్రదాయంగా పేర్కొన్నది. కామన్ లార్డ్ బిరుదాంకితుడైనప్పటికి కామన్స్ సభలో ప్రశ్నలకు సమాధానాలు ప్రత్యేకాధికారాన్ని దత్తంచేసే కార్యక్రమానికి ఆమోదం పొందడమే ప్రత్యామ్నాయం. అయితే అది సులభసాధ్యం మాత్రం కాదు.

బట్లర్‌కు మాడ్లింగ్ సమరన

రెజినాల్డ్ మాడ్లింగ్ ఇప్పుడు డిప్యూటీ ప్రధాని బట్లర్‌కే అంతరంగానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

లార్డ్ హోమ్ కామన్సేతర సభ్యుడు కనుక ఆయన స్థానానికి ఆయన కుడిచేతివాడు మాడ్లింగ్ పోటీ పడుతున్నట్లు తెలుస్తున్నది.

కన్సర్వేటివ్ పార్టీలో కలవరం

బ్రిటిష్ ప్రధాని మంత్రి పదవికి తన వారసునిగా ప్రస్తుత విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్‌ను నియమించాలన్న నిస్సంశయమైన నిర్ణయాన్ని ప్రధాని మాక్మిలన్ నిన్న రాత్రి ప్రకటించడంతో కన్సర్వేటివ్ పార్టీలో తీవ్ర కలవరం ఇయిత్లేరినది.

ప్రధాని మాక్మిలన్ నిర్ణయం పార్టీలో అంతర్విభేదాలు ఇంకా తీవ్రతరం కానానికి దారి తీసింది. మంత్రివర్గంలో వెంటనే తిరుగుబాటు వచ్చింది.

అర్థికమంత్రి రెజినాల్డ్ మాడ్లింగ్ నాయకత్వంలోగల తిరుగుబాటు వర్గ మంత్రులు ఆరోగ్యమంత్రి ఇనోక్ పావెల్ గృహంలో ఇవాళ ఉదయం సమావేశం జరిపినట్టు తెలుస్తున్నది.

హోమ్ జీవిత సంగ్రహం

హోమ్ వంశీకులలో అలెగ్జాండర్ డగ్లస్ హోమ్ 14వ ఎర్ల్. ఆయనలో ఆహోశాలం లేదనీ మితభాషి, అంతవరకు ఆయన విడియంశలవారని వదిలి.

చక్కగా పాడవుగా కనిపించే ఈ స్కాట్లాండ్ ప్రాంతీయుడు కనిపడనీ, బుద్ధిగలవాడనీ, వాదనలో ప్రత్యర్థికి అలవంతడనీకూడా పలువురు చెబుతుంటారు.

1214లో స్కాట్లాండ్ రాజైన విలియమ్ ఈ కుటుంబీకులకు భూములను, కోటను అప్పగించినప్పటి నుండి వారు పేరు ప్రఖ్యాతులలోనే మనారు 8 శతాబ్దాల కాలం గడిపారని చెప్పవలసి ఉంటుంది.

ఇంగ్లండ్, స్కాట్లాండ్ పేర్వేరు రాజ్యాలుగా ఉన్న 15వ శతాబ్దకాలంలో ఈ కుటుంబీకుడొకరు లండన్‌కు స్కాటిష్ రాయబారిగా వచ్చారు 1513లో ఇంగ్లండ్‌తో ఫ్లాడెన్ వద్ద జరిగిన యుద్ధంలో హోమ్ పూర్వీకుడొకరు స్కాటిష్ బలాలకు నాయకత్వం వహించారు.

ఇప్పటి లార్డ్ హోమ్ ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో క్రైస్ట్ కాలేజీలో విద్యనభ్యసించారు. ఆరోజులో ఆయన క్రికెట్ అటగాడుగా పేరు కొట్టారు. సి. సి. ఐ. టు పక్షుడుగా పిక్షాఫిళాలలో ఆయన వర్యటించారు.

1931లో ఆయన లేబర్ పార్టీ రెబెల్ వర్గం నుండి కామన్స్ సభకు ఎన్నికైనారు. అప్పటి నుండి కన్సర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో పదో ఒక పదవిని నిర్వహిస్తూనే వచ్చారు. 1938లో అర్థిక మంత్రి నెవిల్ చాంబర్లైన్‌కు పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేసారు. అటు పిమ్మట ప్రధాని అయిన చాంబర్లైన్ వెంట మ్యూనిచ్ సమావేశానికి వెళ్ళారు. మాక్మిలన్ మంత్రివర్గంలో లార్డ్ హోమ్ విదేశాంగమంత్రిగా పనిచేసారు.

మాక్మిలన్ రాజీనామాకు రాణి ఆమోదం

లండన్, అక్టోబర్ 18 (రాయిటర్, ఎ.పి)

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ రాజీనామా చేసినట్టు నేడు అధికారికంగా ప్రకటించారు.

బకింగ్ హోమ్ భవనం నుండి వెలువడిన ఒక ప్రకటన ఎలిజబెత్ రాణి ఆయన రాజీనామాను అంగీకరించినట్టు కూడా తెల్పుతున్నది,

మాక్మిలన్ అంతరంగిక కార్యదర్శి శ్రీ మోతి టెలికిట్ మధ్యాహ్నం 3-15 గంటలకు (భారత కాలమానం) బకింగ్ హోమ్ భవనంకు వెళ్ళి రాణికి ప్రధాని రాజీనామా సమర్పించారు.

రాజీనామాను కాన్నిమాక్మిలన్ విన్న రాత్రి అస్పత్రిలోని గదిలో కూర్చుని పత్రికలు చదివారు.

ప్రధాని పదవిలో తనకు వారసుడుగా 60 సంవత్సరాలు వయస్కుడైన విదేశాంగమంత్రి లార్డ్ హోమ్‌ను నియమించాలని మాక్మిలన్ నిర్ణయించినట్టు అత్యున్నత స్థాయికి చెందిన ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కన్సర్వేటివ్ పార్టీలో కలవరం

బ్రిటిష్ ప్రధాన మంత్రి పదవికి తన వారసునిగా ప్రస్తుత విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్‌ను నియమించాలన్న నిస్సంశయమైన నిర్ణయాన్ని ప్రధాని మాక్మిలన్ నిన్న రాత్రి ప్రకటించడంతో కన్సర్వేటివ్ పార్టీలో తీవ్ర కలవరం ఇయిత్లేరినది.

ప్రధాని మాక్మిలన్ నిర్ణయం పార్టీలో అంతర్విభేదాలు ఇంకా తీవ్రతరం కానానికి దారి తీసింది. మంత్రివర్గంలో వెంటనే తిరుగుబాటు వచ్చింది.

అర్థికమంత్రి రెజినాల్డ్ మాడ్లింగ్ నాయకత్వంలోగల తిరుగుబాటు వర్గ

జనరల్ అసెంబ్లీకి బెన్ బెల్లా దూత

అల్జీర్స్, అక్టోబర్ 18

మొరాకోలో శాంతి చర్చలు విఫలమైన కారణంగా ప్రెసిడెంట్ బెన్ బెలా తన దూత మహమద్ యాజద్‌ను మితి జనరల్ అసెంబ్లీకి సంప్రతింపులకై పంపారు.

మొరాకో సరిహద్దు స్థావరంపై అల్జీరియా దళాల దాడి

మర్రాకేష్ (అల్జీరియా) అక్టోబర్ 18 (రాయిటర్)

అల్జీరియన్ దళాలు మొరాకో పరిహద్దు స్థావరం అయిన ఇచ్‌పై దాడి జరిపినట్లు మొరాకో అధికారులు నేడు వెల్లడించారు

సరిహద్దులో స్వల్ప ఘర్షణలు

మొరాకో సమాచార మంత్రి ప్రకటన

మర్రాకేష్, అక్టోబర్ 18

అల్జీరియా, మొరాకో పరిహద్దులోని సైనిక పరిస్థితిలో మార్పులేమీ లేదని స్వల్ప సంఘర్షణలు మాత్రం జరిగినవని మొరాకో సమాచార మంత్రి నేడు తెలియ చేసారు.

వచ్చే సెప్టెంబరులో భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసు సభలు

శ్రీ ఎస్.ఎ.డాంగే వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (యు ఎన్ ఐ)

భారత కమ్యూనిస్టుపార్టీ యొక్క కాంగ్రెసుసమావేశం 1964వ సంవత్సరం సెప్టెంబర్ నెలలో జరుగుతుందని ఇవ్వాళ కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే యిక్కడ వెల్లడించారు.

ఈసమావేశం జరిగే ప్రదేశం, కార్యక్రమం యింకా నిర్ణయం కాలేదని శ్రీ డాంగే చెప్పారు.

ఇందాకటి కాంగ్రెసు సమావేశం 1960వ సంవత్సరాంతంలో విజయవాడయందు జరిగింది వచ్చే కాంగ్రెసు సమావేశంలో పార్టీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టనానికి అనుగుణమైన ఒక ముసాయిదాను తయారుచేసేనిమిత్తం, కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ, ఐదుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించింది

టిటో కాలిఫోర్నియా ప్రయాణం వాయిదా

పర్టినియా, అక్టోబర్ 18

ప్రెసిడెంట్ టిటోతన కాలిఫోర్నియా ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు టిటోకు స్వల్ప అస్వస్థత కారణంగా ప్రయాణం వాయిదా పడినట్టు అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

అదనపు పన్నుల ద్వారా గత మూడేండ్లలో రు. 21 కోట్ల సేకరణ

వనరులను పెంపొందించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల కంటే తీసికట్టు కాదని అధికార ప్రతినిధి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18

ప్రణాళిక పెట్టుబడులకోసం అదనపు ఆదాయం రాబట్టడంలో విఫలమైన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అని ప్లానింగ్ కమిషను కార్యక్రమిక డిప్యూటీ చైర్మను ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, మూడవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోనే ఆంధ్రప్రదేశ్ అదనపు పన్నుల ద్వారా 21 కోట్లు సేకరించి పుంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఇతర రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ మెరుగు అని అంటూ ప్రణాళికా కాలం మొత్తానికి పేకరించవలసి ఉన్న 53 కోట్లలో ఎట్టి పరిస్థితులలోను 48 కోట్లకు తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వం రాబట్టగలదని ఆ ప్రతినిధి అన్నారు

లక్ష్యానికి తక్కువపడుతున్న 5 కోట్లు అదనపు శిస్తు విధింపు చట్టం ఆమోదించడంతో జరిగిన ఆలస్యంవల్లే రాబట్టడం సాధ్యం కాకపోవచ్చునని ఆయన అన్నారు.

ఒక్క అభివృద్ధి పన్నులు తప్ప అధిక ఆదాయం రాబట్టకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఉపయోగించినదని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

కార్పొరేషన్ కార్యాలయాల నిర్వహణపై తనిఖీ

ప్రభుత్వ ఉత్తర్వునున్యాయశాఖ పరిశీలించడానికి మునిసిపల్ వ్యవహారాల మంత్రి సమ్మతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18

మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాల నిర్వహణ వ్యవహారాలను పరిశీలించడానికి మునిసిపల్ కమిషనర్ పదోన్నతి పొందిన తనిఖీ అధికారి తనిఖీ చేయాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను న్యాయశాఖ పరిశీలించాలన్న పోతిపాదనను రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రి అంగీకరించారు,

మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాలను పర్యవేక్షణ తనిఖీ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వు అమలును నిలుపుదల చేయాలని కార్పొరేషన్ స్థాయీ సంఘం తెలిపిన అభిప్రాయాన్ని నగర మేయర్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన పైనిర్ణయం తీసుకొన్నారు. కార్పొరేషన్ కార్యాలయాలను తనిఖీ చేయాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు అమలును నిలుపుదల చేయవలసిందని కోరే ప్రతిపాదనను, మునిసిపల్ కార్పొరేటర్లు పరిశీలించడానికి కార్పొరేషన్ నగర మేయర్ కార్పొరేషన్ సభ్యులు ఇరువురు సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నట్లు తెలుస్తున్నది.

మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాల నిర్వహణ వ్యవహారాలను పరిశీలించడానికి మునిసిపల్ కమిషనర్ పదోన్నతి పొందిన తనిఖీ అధికారి తనిఖీ చేయాలన్న అంశాన్ని రాష్ట్ర న్యాయశాఖ పరిశీలించగలదని ఆశించడమైనది.

మునిసిపల్ వ్యవహారాల మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం నగర మేయర్ ఏర్పాటుచేసే కార్పొరేషన్ ఆఫీసు పనుల సమావేశాన్ని కొద్దిరోజులు వాయిదా వేయడానికి కార్పొరేషన్ స్థాయీ సంఘం నిర్ణయించింది.

కార్పొరేషన్ స్థాయీ సంఘం చేసిన ఈ నిర్ణయం పరిపక్వమైనదని స్థాయీ సంఘంలోని ముగ్గురు కాంగ్రెసు సభ్యులు శ్రీ యం. ఆర్. రామారావు, డాక్టర్ మాజీ డెప్యూటీ మేయర్ కాకోలాం విజయలక్ష్మి కార్పొరేషన్ అధ్యక్షులు పనుల వేళ వెలుపల అంగీకరించిన అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు

కార్పొరేషన్ కార్యాలయాలనుతనిఖీ

(మిగతా 6వ పేజీలో)

పోటీపార్టీస్థాపనయత్నంతోసంబంధం ఉన్నట్టుగా సుందరయ్యపై ఆరోపణ

గోపాలన్‌కు సంజాయిషీ చెప్పుకునే అవకాశం: క్రమశిక్షణ చర్య ప్రతిపాదనపై నిర్ణయం నేటికి వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

ఎ కె గోపాలన్‌పై క్రమశిక్షణచర్య గైకొనాలని సిఫార్సుచేస్తున్న ఒక తీర్మానాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నేడు చర్చించి, ఈ విషయంలో తన నిర్ణయాన్ని రేపటికి వాయిదా వేసింది గోపాలన్‌పై అభియోగం నమోదు విధించాలని, పార్టీ కేంద్ర కార్యవర్గం మండి ఆరువారాలపాటు ఆయన నిర్వహించాలని ఈ తీర్మానం సూచించింది

జాతీయసమితిలో "తనపై జరిగిన దర్జాప్రస్టాన్" గోపాలన్ ఒక ప్రకటన చేసిన తరువాత ఈతీర్మానంపై రేపు ఉదయం సమావేశంలో ఓటింగు జరుగుతుంది.

కలకత్తాలో పికెటింగ్ ముగా వారు ఏర్పాటు చేసిన ఒక బహిరంగసభలో పాల్గొని గోపాలన్ పార్టీ ఆదేశాన్ని ధిక్కరించాడని ఈ తీర్మానంలో ఆరోపించబడింది.

సుందరయ్యపై ఆరోపణలు

అంతకుముందు, జాతీయ సమితి సమావేశంలో, సుందరయ్యపై కొన్నిఆరోపణలను గురించి చర్చించారు.

సుందరయ్యపై ఆరోపణలను మరికొంత దీర్ఘంగా పరిశీలించే నిమిత్తం పాటని పార్టీ కంట్రోల్ కమిషన్‌కు నివేదించాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించింది.

గోపాలన్‌పై మోపబడిన ఒకఆరోపణ వంటి దే సుందరయ్యపై కూడా మోపబడినది పోటీ కమ్యూనిస్టుపార్టీ కేంద్రాన్ని నెలకొల్పడానికి జరిగిన యత్నంలో సుందరయ్యకు సంబంధం ఉన్నదని ఆయనపై ఆరోపణ చేసారు సుందరయ్య పార్టీ విధానానికి విరుద్ధమైన ప్రవర్తనలు చేపడాడని కూడా ఆయనపై సభ్యులు ఆరోపణ చేసారు. తన ప్రవర్తనలను ఉన్నది ఉన్నట్టుగా జాతీయ సమితి సమావేశంలో పేర్కొనడం జరగలేదని శ్రీ సుందరయ్య అన్నారు.

గోపాలన్ వ్యవహారంపై చర్చ జరిగినప్పుడు డాంగే వర్గానికి చెందిన పలువురు సభ్యులు గోపాలన్ ప్రవర్తనను తీవ్రంగా విమర్శించారు డాక్టర్ బి. ఎ. అహమద్, శ్రీ భూపేశ్ గుప్తా, శ్రీ యం. యస్. గోవిందన్ నాయర్ యోగేంద్రవర్మ డాంగే చర్చలో పాల్గొన్నారు.

గోపాలన్ కేంద్ర కమిటీ సభ్యత్వాన్ని తాత్కాలికంగా రద్దు కావాలని సూచించిన సిఫారసుకు సంబంధించిన భాగాన్ని తీర్మానంనుండి తొలగించాలని కోరుతూ, శ్రీ గుప్తా ఒక సవరణను ప్రతిపాదించారు.

కలకత్తా సభలో తను పాల్గొనడం పార్టీ నిర్ణయాలకు రిత్యా తప్పిదమే అయినప్పటికీ రాజకీయరీత్యా, నైతిక రీత్యా అది సమర్థనీయమైన చర్యయే అని గోపాలన్ జాతీయ సమితి సభ్యులకు వివరించారని తెలుస్తున్నది.

బెంగాల్ ఆహార ధాన్యాల కొరతవల్ల నిరసన తెలిపేందుకు డిటెన్యూల విడుదల చేయాలని అభ్యర్థించడానికి ఏర్పాటు చేసిన సభ కాబట్టి ఈ సభకు మద్దతునివ్వడం తన విద్యుక్త ధర్మంగా భావించమని ఆయన అన్నారట!

కేంద్ర కమిటీ ఇవేళం అందరానికి ముందుగా కొత్త కార్యక్రమానిర్ణయించుకొనడంజరిగిందని కూడా ఆయన వివరించారు.

చర్య తీసుకొనడం నైతికంగా తప్పిదమని సంబూద్రిపాద్ లేఖ

గోపాలన్‌పై క్రమశిక్షణ చర్య తీసుకొనడం నైతికంగా తప్పిదమని, అందువల్ల పార్టీ దేశ సమగ్రతకు భంగకరమని శ్రీ సంబూద్రిపాద్. డాంగేకు ఒక లేఖ రాశారు శ్రీ సంబూద్రిపాద్ జాతీయ సమితి సమావేశానికి హాజరు కాలేదు.

ప్రస్తుత నాయకత్వంపై ఆరోపణ

తమ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడు, ప్రస్తుతనాయకులుగా ఉన్నప్పుడు తనకు తెలియకుండా తెరవెనుక భాగవతాలు చాలాసాగించారనికూడా శ్రీ సంబూద్రిపాద్ ఆరోపించారు

ఆక్రమిత కాశ్మీర్‌లో ఆకలి చావులు

శ్రీనగర్, అక్టోబర్ 18

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోని జాఖార్డూ తహసీల్‌లో ఆకలి అకలి చావులు సంభవించినట్టు తెలుస్తున్నది అపారధాన్యాల నిరవధిక కరువువల్ల వందువల్ల ఈ దుర్ఘటనలు జరిగినవి.

'దురాక్రమణ ప్రతిఘటనకు దేశ ప్రజలకు' ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

కేంద్రసమాచార శాఖ మంత్రిత్వశాఖ కాలూకు గేయపాటకి విభాగం అధ్వర్యంక్రింద అష్టమ వేసవి పాటల పోటీలు ఈ సంవత్సరం ఏ పిలే -మే కు ఐదులు సవంబరు 18 వ తేదీ మంచి మూడు వారాలపాటు జరుగుతాయి. లోగడ వలెగాక యీ సంవత్సరం పాటలు దురాక్రమణ ప్రతిఘటనకు సంబంధించిన ఇతివృత్తాలతో భారత ప్రజల మన స్థత్వాన్ని వ్యక్తం చేసేవిగా వుంటాయి.

ఈ ఉత్సవాలలో పాల్గొనే పదిరాష్ట్రాలవారు తెలుగు హిందీ బెంగాలీ, మరాఠీ, ఒరియా, తదితర ప్రాంతీయ భాషలకు చెందిన 12 పాటలను ప్రదర్శిస్తారు.

న్యూఢిల్లీలో ప్రదర్శన మైదానంలోని రంగమంచ్ థియేటరులో ఈ పాటలు ప్రదర్శనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు జరిగాయి. ప్రవేశరుసుము లోగడవలెనే తక్కువే వుంటుంది. కాని పాటలు ప్రదర్శనం సాయంత్రం 6-30 గంటలకు ప్రారంభమౌతుంది.

దేశ స్వాతంత్ర్యానికి చైనా భంగం కలిగిస్తే ప్రతిఘటన తథ్యం

శ్రీ డాంగే స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (పి.టి.ఐ)

జాతీయ సార్వభౌమాధికారమును సమైక్యతను, ప్రతిష్ఠను కమ్యూనిస్టుపార్టీ సమర్థిస్తుందని. భారత దేశపు స్వాతంత్ర్యానికి భంగం కలిగించటానికి చైనా ప్రయత్నిస్తే ఆ ప్రభుత్వంతో తమ పార్టీ పోరాడుతుందని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఎ డాంగే యిక్కడ చెప్పారు

"చైనా దేశపు కార్మిక వర్గంపట్ల మన మైత్రీభావం కలిగివున్నాము చైనా ప్రభుత్వం తప్పుచేస్తే దానికి అదేశ ప్రజలు నిందార్హులుగారు ఒక దేశపు కార్మికవర్గం మరొక దేశపు కార్మికవర్గంపైన దెబ్బతీయడు ఇదే కమ్యూనిస్టు సిద్ధాంతం" అని శ్రీ డాంగే చెప్పారు

భారత కమ్యూనిస్టుపార్టీ పోరవక్షకి "న్యూఏజ్" పత్రికవారి కోసం వ్రాసిన లేఖలో శ్రీ డాంగే ఉపన్యసిస్తూ పైవిధంగా అన్నారు ఈ ఉత్సవలో కమ్యూనిస్టు దేశాల రాయబారులు, ప్రముఖులు పాల్గొన్నారు

సంయుక్త వైమానిక విన్యాసాలకు అమెరికా నుండి 18 జెట్ ఫైటర్లు

లాస్ వెగాస్ అక్టోబర్ 18 (పి టి ఐ)

అమెరికా జట్ ఫైటర్ విమానాలు సంయుక్త వైమానిక విన్యాసాలలో పాల్గొనే నిమిత్తం న్యూఢిల్లీ వచ్చనున్నాయి. విమాన శకలాలకు తేసిన పాటనను ఉల్లంఘిస్తూ పోలియట్ రష్యాయిలా తలిపింది

ఈ సంయుక్త వైమానిక విన్యాసాలలో భారతీయులు, అమెరికనులు, బ్రిటిషు దేశస్థులు పాల్గొంటారు

ఈ సంయుక్త వైమానిక విన్యాసము యొక్క ప్రధానోద్దేశము కమ్యూనిస్టు దేశ వైమానిక దాడి అవకాశమును ఎదుర్కొనుటకు భారతీయ వైమానిక సిబ్బందికి శిక్షణ యివ్వటంలో తోడ్పడుటమే

18 జట్ ఫైటర్ విమానములు, బాటిల్ లిట్లను అమర్చడం చేయబడి దాదాపు 800 మంది శాలసి వుంటుందని పైవ్యక్తి వివరించి వుంది.

గూడ్స్ రైలుపై ప్రమాదం

మోహనా అక్టోబర్ 18

పశ్చిమ రైల్వేలో మోహనా జంక్షన్ స్టేషన్ సమీపంలో నేటి ఉదయం ఒక గూడ్స్ రైలుపై పట్టాలు తప్పినది.

రేపాల రౌత్య రాయబారులు ప్రస్తుతం యిక్కడ సమావేశమౌతున్న భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సభ్యులు హాజరైనారు

సంయుక్త వైమానిక విన్యాసాలకు అమెరికా నుండి 18 జెట్ ఫైటర్లు

లాస్ వెగాస్ అక్టోబర్ 18 (పి టి ఐ)

అమెరికా జట్ ఫైటర్ విమానాలు సంయుక్త వైమానిక విన్యాసాలలో పాల్గొనే నిమిత్తం న్యూఢిల్లీ వచ్చనున్నాయి. విమాన శకలాలకు తేసిన పాటనను ఉల్లంఘిస్తూ పోలియట్ రష్యాయిలా తలిపింది

ఈ సంయుక్త వైమానిక విన్యాసాలలో భారతీయులు, అమెరికనులు, బ్రిటిషు దేశస్థులు పాల్గొంటారు

ఈ సంయుక్త వైమానిక విన్యాసము యొక్క ప్రధానోద్దేశము కమ్యూనిస్టు దేశ వైమానిక దాడి అవకాశమును ఎదుర్కొనుటకు భారతీయ వైమానిక సిబ్బందికి శిక్షణ యివ్వటంలో తోడ్పడుటమే

18 జట్ ఫైటర్ విమానములు, బాటిల్ లిట్లను అమర్చడం చేయబడి దాదాపు 800 మంది శాలసి వుంటుందని పైవ్యక్తి వివరించి వుంది.

16 మంది యు. పి. మంత్రులు తిరిగి ప్రమాణ స్వీకారం

లక్నో అక్టోబర్ 18

రాష్ట్రాంగం పదవీచ్యుతులైన (పిటి ఐ) చట్టంలో నిర్దేశించిన విధంగా మూడవ నిర్ధిష్ట అవధిలో 16 మంది యు పి మంత్రులు నేడుతిరిగి ప్రమాణ స్వీకారం చేసారు.

యు పి గవర్నర్ శ్రీ బిశ్వనాథ్ దాస్ నేటి సాయంత్రం ప్రమాణస్వీకార కార్యక్రమాలనుపర్యవేక్షించారు యు పి శాసన సభ స్పీకర్ శ్రీ వర్మ నిన్న ఇచ్చిన రూలింగ్ దృష్ట్యా ఈ మంత్రులు తిరిగి ప్రమాణ స్వీకారం చేయవలసిన అగత్యం ఏర్పడింది.

పంచాంగం

శనివారం

19-10-1968

శ్రీ శోభకృత్ సంవత్సర నిజ ఆశ్వీయుజ మాసం విదియ రాత్రి 10-55 వరకు స్వాతి ఉదయం 10-15 వరకు వర్జ్యం పగలు 4-33 మొదలు 6-21 వరకు.

వ్యాపారస్తులకు:- పెట్టుబడిగారాలు మంచి ప్రతిపాదనలు తెలివి నూనెలు నిలకడ పసుపు కంపెనీ షేర్లు తెలివి

రైతులకు - చెట్టు పాటుటకు, కోతలకు, పశువులు ధాన్యములు కొనుటకు మంచిది

మంచిచెడ్డలు:- వ్యాపార వృద్ధికి, పెట్టుబడులకు, స్థిరాస్తి కొనుటకు ప్రయాణాలకు పెద్దల సహాయము పొందుటకు శుభ కార్యాలోచనలకు అధికారుల దర్శనములకు, వినోదాలకు వరకులు కొనుటకూ మంచిది.

అదృష్ట సంఖ్యలు:- 8-0-9.

ఆంధ్రభూమి

శనివారం, అక్టోబర్ 19-'63

అయూబ్ కుయుక్తులు

కొత్త సిద్ధాంతాలను సృష్టించడంలో పాకిస్తాన్ నియంత సిద్ధహస్తుడు. స్వదేశంలో ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేసి దాన్ని "బేసిక్" ప్రజాస్వామ్యమన్నాడు. ఆ విషయం వాళ్ల దేశీయ సమస్య. అక్కడి ప్రజలకు అయూబ్ నియంతృత్వం హాయిగా ఉంటే పదిమైనదనీ, పాక్ గస్తీ దళాలు కాలాలపాటు ఆ వ్యవస్థ కిందనే సుఖపడవచ్చును: మనకనవసరం. నియంత అయూబ్‌ఖాన్ అంతటితో ఆగక, కాశ్మీర్‌పై కొత్త సిదాంత మొకటి లేవదీశాడు. కాశ్మీర్ మనకు శుద్ధ నిరుపయోగమట. అనగా ఇండియా కెందుకూ ఉపకరించదట. ఐనప టికీ పట్టుదల కోసం మన గుప్పెటలో పెట్టుకున్నామట.

ఆ మాటలకు అర్థమేమిటో ఆయనకే తెలియాలి. మన దేశంలో అంతర్భాగమైన ఒక ప్రాంతం ఉపయోగమా, నిరుపయోగమా అనే సమస్య ఎలా వస్తుంది? హిమాలయాలలో చైనీయులు ఆక్రమించుకున్న ప్రాంతాన్ని ఒక పుడు శ్రీకృష్ణమీనన్ "పరిపాలితం" కాని ప్రాంతం అంటూ వర్ణించారు. అటుతరువాత ధోరణి మార్చుకున్నారు. అది వేరే విషయం. కాశ్మీరును ఆ విధంగా చిత్రించడానికీ వీలు లేదు. కొత్తరకం సిద్ధాంతాన్ని లేవదీసి అసలు సమస్యలను మరుగు పరచడమే అయూబ్ ఉద్దేశం. ఆయన ప్రసంగం పట్ట మన కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన ఆక్షేపణ తెలియచేయడం అవసరం.

ఇండియా-పాకిస్తాన్ విరోధాలను నిరంతరం రెచ్చగొడుతూండడమే అయూబ్ ఏకైక లక్ష్యంగా కనబడుతున్నది. అందుకు పూర్వం రాజకీయ నాయకులను కాదని, మిలిటరీ సహాయంతో అధికారానికి వచ్చిన అయూబ్‌ఖాన్, ఇండియాను ద్వేషించడంలో రాజకీయ నాయకులకన్న తానే రెండాకులు ఎక్కువ చదివినట్లు ప్రవర్తిస్తున్నాడు పాకిస్తాన్ దురదృష్టమదేమో కాని, లియాఖత్ అలీఖాన్ హత్య తరువాత ఇంగిత జ్ఞానమున్న నాయకత్వమే కరువైంది. పాకిస్తాన్ ఎందుకు ఉదయించిందో ఇండియాను ద్వేషించడం కోసమే అన్నటుగా అక్కడి పరిపాలకులు తయారైనారు.

దేనిని సాధించడం కోసం అయూబ్‌ఖాన్ అలా ప్రవర్తిస్తున్నాడో గాని అటు కాశ్మీర్ సమస్యా యిటు తూర్పు పాకిస్తాన్ సమస్యా నిరంతరం సరిహద్దులను రెచ్చగొడుతూనే ఉన్నాడు. అస్సామ్ సరిహద్దు రేఖ దగ్గిరా, త్రిపురా సమస్యా, దురాక్రమణలు జరుగుతూనే ఉన్నాయి. పాక్ సైనికులు యివతల సరిహద్దులోకి కాల్పులు జరుపుతారు; లేదా లోపలకు చొచ్చుకు వచ్చి మనుషులనూ, పశువులనూ, పంటనూ అపహరిస్తారు. అలాగ కొన్ని సంఘటనలు జరగగా, మనం ఆక్షేపణలు తెల్పగా చివరకు రేఖకటూ యిటూ స్థానికాధికారులు సమావేశమై, ఒడంబడికకు వస్తారు. కాని ఆ ఒడంబడికకు చిల్లిగవ్వంత విలువకూడా ఉండదు. ఆ మరుసటి నుండీ అంతా యథాప్రకారమే; కాల్పులు, దురాక్రమణలు, మళ్లీ జరుగుతాయి.

సంప్రదింపులు, ఒడంబడికలు, కాల్పుల విరమణ-అన్నీ బూటకం కిందతయారైనాయి. ఈ నెల ప్రారంభంలోనే లాతీతిల్లా - దుమాబారీ ప్రాంత సంఘటనపై ఒప్పందం కుదిరింది. కాని, ఉల్లంఘనా అప్పుడే ప్రారంభమైనదనీ, పాక్ గస్తీ దళాలు సరిహద్దు చౌకీలను ముందుకు త్రోసి, ప్రెంచీలు తవ్వుతున్నారనీ, వార్తలు వినవస్తున్నాయి. త్రిపురా ప్రాంతం వద్ద పాకిస్తాన్ ప్రజలే గస్తీ దళాల మదతుతో సరిహద్దు స్థంభాలను ఊడబీకుతున్నారట. అంతేకాక, కరీమ్‌గంజ్, ఖాసీ హైన్‌తియా ప్రాంతాలలో పాకిస్తాన్ సైనిక సమీకరణ జరుగుతున్నదని వినవస్తున్నది.

పాక్ నియంత ప్రవర్తనలోని అంతర్యమేమిటో? తూర్పుపాకిస్తాన్ సరిహద్దులను స్థిరంగా నిర్ణయించకండా, నిరంతరం ఉద్రిక్తత నిలబెట్టడం ఒక ఉద్దేశం. అలా చేస్తే ఇండియా బేరానికి వచ్చి, కొంత ప్రాంతాన్ని అర్పించడమే కాకండా, అస్సామ్, త్రిపురా ప్రాంతాలలోకి అక్రమంగా కొన్ని వేల మందిని ప్రవేశించిన పాకిస్తాన్ పౌరులను వెళ్లగొట్టడానికి సంకోచిస్తుందనీ, అంచేత మరికొందరు పాకిస్తానీయులను పంపవచ్చుననీ యింకొక ఉద్దేశం కావచ్చును.

ఐతే పాకిస్తాన్ నియంత తప్పుడు అంచనా వేసుకుంటున్నాడు. సామరస్యం కోసం, సమస్యల పరిష్కారం కోసం-మన కేంద్ర ప్రభుత్వం చాలా ఓర్మి వహించింది. కాని నిష్ప్రయోజనమైంది. చైనా వేర్పిన గుణపాఠంతో మనకు కనువిప్పు కలిగింది. పొరుగు దేశాలైన చైనా-పాకిస్తాన్‌లు రెండూ లాలూచీ అవడమే కాక మన సహన భావాన్ని దుర్బలత్వం క్రింద జమకట్టాయని కూడా గ్రహించాయి. అంచేత దేశరక్షణ పాటవాన్ని పెంచుకుని, సరిహద్దులను కాపాడుకోవడమొక్కటే మార్గమని జాతి దీక్ష వహించింది. పాకిస్తాన్ - చైనా నియంతలు యిప్పట్లో గ్రహించక పోయినా, ఇండియా దృఢనిశ్చయంతో ఉందనీ, బెదరిపులకు లొంగదనీ ముందు తెలుసుకుంటారు. చైనా-పాకిస్తాన్‌ల వైరం మనకు దీర్ఘకాలిక సమస్య. ఎదుర్కొనినిలబడడమొక్కటే కర్తవ్యం.

రాజకీయ పర్యావలోకనం

దక్షిణ ఆఫ్రికాతో చైనా వాణిజ్య సంబంధాలు

ఇటీవల చైనా ప్రజారిపబ్లిక్ 14వ వార్షికోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ చైనా ప్రధాని చౌఎన్-లై ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాలలో జాతీయ ప్రజాస్వామ్య ఉద్యమాలకు మదతు ఇవ్వడానికి చైనా సర్వవిధాలా కృషి చేసిందని ఉద్ఘాటించారు. అయితే చైనా సర్వవిధాలా కృషి చేసిన మాట మాత్రం వాస్తవమే. ఎందుకు కృషి చేసింది అన్నవిషయం వేరు. ఆయాదేశాలలో జాతీయ ప్రజాస్వామ్య ఉద్యమాలను బలపరచి మద్దతు ఇవ్వడానికిబదులు చైనా ఆయా ఉద్యమాలను ఉక్కుపాదాల క్రింద అణచివేయడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వాలకు మద్దతు ఇచ్చింది.

ఈ వాదు ప్రపంచంలో పౌరాణిక, స్వాతంత్ర్యప్రియ దేశాలన్నీ కూడా దక్షిణ ఆఫ్రికా జాతివివక్షతా విధానాన్ని నిరసిస్తున్నాయి. దక్షిణ ఆఫ్రికాలోని ప్రజలకు సాధారణ మానవునకు ఉండే ప్రాతినిధిక హక్కులను కూడా ప్రభుత్వం ఇవ్వనందుకుగాను ఆ ప్రభుత్వంతో చాలా దేశాలు సంబంధాలు తెగతెంపులు చేసుకొన్నాయి.

ఆసియా ఆఫ్రికా దేశాల పీడిత ప్రజల విముక్తి కొరకైనా కంకణం కట్టుకొన్నామని పెద్దగా బాకా కొడుతూ ఎంతో హడావిడి చేస్తున్న చైనా ఒకవంక దక్షిణ ఆఫ్రికా ప్రజలకు మరొకవంక ఆఫ్రికా దేశాలకూ తాము చేసిన బాగ్దాదాలను ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేస్తూ దక్షిణ ఆఫ్రికా నియంతృత్వ ప్రభుత్వంతో వాణిజ్య సంబంధాలు పెంపొందించుకొంటున్నదని తెలియవస్తున్నది ఇది వారు పీడితప్రజల విముక్తి ఉద్యమానికి ఇచ్చే మద్దతు.

దక్షిణాఫ్రికాతో వాణిజ్యం నిలిపివేయాలని తాము నిర్ణయించినట్లు చైనా ప్రభుత్వం ఒకసారి కాదు మూడుసార్లు ప్రకటించింది. కాని ఆ ప్రకటన ఉత్త ప్రకటనగానే ఉండిపోయింది. చైనా వాణిజ్యం నిర్ణయాన్ని ఎన్నడూ అమలు పరచినపాపాన పోలేదు. దక్షిణ ఆఫ్రికా వస్తులను మోసగించి, వారిని తప్పుదారి పట్టించడానికే చైనా ఈ ప్రకటనలు చేస్తూవచ్చింది. పైగా మరో విచిత్రం ఏమంటే ఇలా ప్రకటించడం జరిగిన తర్వాత పతిసారీ చైనా దక్షిణాఫ్రికా ప్రభుత్వంతో వాణిజ్యం మరింత పెంపొందించుకొంటూ వచ్చింది.

చైనా ప్రభుత్వం 1960 జూలై మాసంలో దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంతో ఆర్థిక, వాణిజ్య సంబంధాలు తగ్గించుకొంటున్నట్లు ప్రకటించింది కాని వాస్తవం ఇందుకు విరుద్ధంగా ఉన్నది. ఆ సంవత్సరంలో చైనా దక్షిణ ఆఫ్రికాకు 2.8 మిలియన్ల డాలర్ల విలువ మేరకు సరుకులు ఎగుమతి చేసింది. ఆ రేగం నుంచి 9.8 మిలియన్ డాలర్ల విలువచేసే సరుకులు దిగుమతి చేసుకొన్నది చైనా ప్రభుత్వం ప్రకటన వెలువడిన తర్వాత 1960 ఆగస్టు-డిసెంబరుల మధ్య ఆ అయిదు నెలల కాలంలోనే దక్షిణ ఆఫ్రికా నుంచి చైనా దిగుమతులు 187.289 డాలర్ల విలువ మేరకు చైనాకుంచి దేశానికి ఎగుమతులు 766.3.4 డాలర్ల విలువ మేరకు పెరిగాయి

అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి

ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు, దక్షిణ ఆఫ్రికా భారతీయ కాంగ్రెసువంటివివిధ ఆఫ్రికా జాతీయ ఉద్యమ సంస్థలలో ఏర్పడిన "దక్షిణ ఆఫ్రికా యునైటెడ్ ఫ్రంట్" అనే సంస్థ తమ ఉద్యమానికి చైనా నిజంగానే మద్దతు ఇస్తున్నదని భ్రమపడి 1961 జనవరిలో దక్షిణ ఆఫ్రికాతో ఆర్థిక, వాణిజ్య సంబంధాలు పూర్తిగా తెగతెంపులు చేసుకొని, దక్షిణ ఆఫ్రికాను వెలివేసినవలెనంటి గట్టిగా కోరుతూ చైనా ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసింది. చైనా వెంటనే సరేనంటూ సమాధానం పంపింది. కాని దక్షిణ ఆఫ్రికాలో మరింత పెద్దఎత్తున, మరింత శీఘ్రంగా వాణిజ్యం పెంపొందించుకోవడం పారంభించింది.

దక్షిణాఫ్రికాలో వాణిజ్యం నిలిపివెయ్యాలని 1961లో తొలిపారిగా ఉద్యమం కొనసాగింది పరిగ్రహ ఆ వత్సరంలోనే చైనా దక్షిణాఫ్రికాలో పెద్ద ఎత్తున వ్యాపారం సాగించింది ఆయేడు దక్షిణాఫ్రికాకు చైనా ఎగుమతుల విలువ 9 మిలియన్ డాలర్ల విలువమేరకు పెరిగింది అంతకు ముందు ఎన్నడూ ఇంత పెద్దఎత్తున వాణిజ్యం జరగలేదు.

గత ఏడు వత్సరంకూడా చైనా దక్షిణ ఆఫ్రికా దేశ మధ్య ఎగుమతులు దిగుమతులు పుర్వ సంవత్సరం కంటే ఎక్కువ అయ్యాయి అదే దక్షిణ ఆఫ్రికాతో వాణిజ్య సంబంధాలు తగ్గిస్తున్నట్లు చైనా రెండవసారి ప్రకటించినతర్వాత వారి వాణిజ్యం ఇంత పెరిగింది 1968 జనవరి, ఫిబ్రవరి మాసాలలో దక్షిణ ఆఫ్రికాకు చైనా దిగుమతులు అకస్మాత్తుగా ఒక్కసారి పెరిగాయి. ఆ రెండు నెలల్లో ఆ ఫిరాయింపు 2,250,000 పౌండ్ల విలువ చైనా దిగుమతి చేసుకొన్నది

చైనా చైతన్యపరిచే మాటలకూ చేసే పనులకూ ఎంత వ్యత్యాసమున్నదో దిన్నిబట్టి మనిదితం అవుతోంది. దక్షిణ ఆఫ్రికా వలని పాలకులతో తాము వాణిజ్యం చెయ్యడం లేదట దక్షిణ ఆఫ్రికాలోని కొన్ని ప్రయివేటు సంస్థలతో మాత్రమే వారు వ్యాపారం సాగిస్తున్నారట! అందువల్ల చైనా ప్రభుత్వం తమ బాగ్దాదం చెల్లించుకొన్నట్లే అయ్యిందట. పదో మాటలగాండీసిన ఒకవంక దక్షిణఆఫ్రికా ప్రజలను మోసం చేస్తూ మరొకవంక దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంతో వాణిజ్యం పెంపొందించుకొంటోంది చైనా. పీడితప్రజలను మోసం చెయ్యడమే చైనాకారి వాణిజ్యాభివృద్ధి సాధనం అయింది.

అన్నిరకాల చేనేతబట్టకు రిబేటు సౌకర్యం

త్వరలో లభించగలదని మంత్రి వెల్లడి

ఆమనగల్లు, అక్టోబర్ 18

ఆమనగల్లు చేనేత సహకార సంఘం 15వ వార్షిక మహాజనసభ ఇటీవల జరుపబడినది సభకు శ్రీమతి శాంతిబాయి అధ్యక్షత వహించారు. లఘుపరిశ్రమలశాఖ మాత్యులు శ్రీ యం.ఎస్. లక్ష్మీనరసయ్య సభను ప్రారంభించిరి.

అన్నిరకములైన చేనేత బట్టలకు రిబేటు సౌకర్యము కలుగజేసే ఆలోచన ప్రభుత్వానికి యున్నటినుంచో ఉన్నదని, అట్టి దానిపై కొద్దిరోజులక్రితమే ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినదని తెలిపారు. కొద్దిరోజులలో అనిరయం అమలులోకి రాగలదని, అందువలన చేనేత ఉద్యమానికి యెంతో ఉపయోగ పడగలదని, ప్రభుత్వంచేసిన పనాయాన్ని పద్నిని యోగం చేసుకొను బాధ్యత చేనేత సంఘాలపై గలదని డాక్టర్ లక్ష్మీనరసయ్య చెప్పారు.

శ్రీమతి శాంతాబాయమ్మ మాట్లాడుతూ, సంఘము వారు తోడిన ప్రకారం ప్రస్తుతం గృహావసతి కలుగజేయుచానీ పిలుండదని అవసరమైన ఫ్యాక్టరీ భవన నిర్మాణానికి కొంత అప్పు, కొంత విరాళం రూపములో ప్రభుత్వముద్వారా యిప్పించుటకు గట్టి ప్రయత్నం చేయగలనని వాగ్దానము చేసిరి.

హైదరాబాద్ కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మాడిశ్యా రావు కూడా ప్రసంగించారు. మహాజన సభకు చేనేత పత్రిక ఎడిటరు శ్రీ ఏ. వి. నర్సయ్య జిల్లా సహకార సంఘముల డిప్యూటి రిజిస్ట్రారుగార్లు, డిప్యూటి కలెక్టరు వాణిజ్య పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు స్థానిక పంచాయతి సమితి అధికారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గం ఎన్నికయినది శ్రీ పసిలి రామదేవు అధ్యక్షులు శ్రీ గుజ్జరి రాములు ఉపాధ్యక్షులు శ్రీ గాజుల గంగయ్య కార్యదర్శి, పసిలి చంద్రయ్య కోశాధికారి అనని రాములు డైరెక్టరు శ్రీ మునుబారాయణ డైరెక్టర్ గుర్రం శంకరయ్య డైరెక్టరు గుజ్జరి బాలకిష్టయ్య డైరెక్టరు. రామని ఎల్లయ్య డైరెక్టరు. ఎర్రెవుల్లయ్య డైరెక్టరు మేకల బాలకిష్టయ్య డైరెక్టరు శ్రీ ఎలె రామదేవు వందన సమర్పణతో సభ ముగిసినది.

బ్రిటిష్ ప్రధాని రాజీనామా

(1వ పేజీ తరువాయి)

తెలియని ఈ మనిషితో కలిసి ఉండడం ఎలాగో నిర్ణయం గురించి తెలియగానే ఆశ్చర్యపోయాను" అని ఎవరో ఒక మంత్రి అన్నట్టు ఆవతికి ప్రాసింది. మంత్రి ఎవరో తెలుపలేదు.

వచ్చే ఎన్నికలలో పార్టీకి నాయకత్వం వహించగలశక్తి లార్డుహోమ్‌కు లేదని ఆయన చాలా మెతకమనిషిఅని కన్సర్వేటివ్ పత్రిక డెయిలీటెలిగ్రాఫ్ పత్రిక వ్రాసింది.

లార్డ్ హోమ్ 1931 నుండి 1945 వరకు, 1950-51 సంవత్సరాలలోను కామన్స్‌సభ, సభ్యులుగా ఉన్నారు. అయిదేళ్ళ పాటు కామన్వెల్త్ వ్యవహారాల మంత్రిగా కూడా ఉన్నారు. 1960 సంవత్సరంలో ఆయనను మార్షిలస్ విదేశాంగ మంత్రిగా నియమించినప్పుడు కలవరం బయలుదేరింది. అంతా అపహాస్యం చేశారు కూడా అంతా అనుకొన్నట్టు కేవలం కీలుబొమ్మగా మాత్రమే ఉండకుండా సమర్థవంతంగా తన కార్యవిధుల్ని నిర్వర్తించారు.

లార్డ్ హోమ్ ప్రధాని కావాలంటే ఆయన లార్డు విధానం పరిత్యజించవలసి ఉంటుంది. లార్డు సభకు చెందిన వ్యక్తి ప్రధానిగా ఉండడానికి 1895-1902 మార్క్విస్ ఆఫ్ సాలిస్బరీతో చివ్వ వ్యక్తి చెప్పడం జరిగింది.

గత సంవత్సరం వరకు లార్డుగా ఉన్న వ్యక్తి కామన్స్ సభకు ఎన్నిక కావడం అసంభవమైనదిగానే ఉండేది, కాని ఇప్పుడు అందుకు సులభమైన పద్ధతిని ప్రవేశ పెట్టారు. విడదుకు పరిత్యజించి కామన్స్‌లో గల ప్రత్యేక రక్షిత స్థానానికి పోటీ చేయవచ్చు.

హోమ్ కింద పనిచేసిన కొందరు విదేశీయులు వర్గ మంత్రులు అసమ్మతి వ్యక్తపరచారు: బట్లర్ మాత్రం ఆయన కింద పనిచేయడానికి నిశ్చయించుకున్నట్టు తెలుస్తున్నది.

సైనిక తిరుగుబాటుద్వారా ఏర్పడ్డ ప్రభుత్వాలకు అమెరికా సహాయం నిషేధం

సెనేట్ ఉపసంఘం సిఫార్సు

వాషింగ్‌టన్, అక్టోబర్ 18 (రాయిటర్)

సైనిక తిరుగుబాటు ద్వారా ఏర్పడిన ప్రభుత్వాలకు సైనిక, ఆర్థిక సహాయం విషయంలో అయా సందర్భాల దృష్ట్యా నిషేధం విధించాలని సెనేట్ విదేశ వ్యవహారాల ఉపసంఘం నిన్న సిఫార్సు చేసింది.

అట్టి సహాయాన్ని పూర్తిగా నిషేధించాలని సెనేట్ సభ్యుడు వెయిన్ మార్సే చేసిన ప్రతిపాదనపై ఉపసంఘం పై విధంగా సిఫార్సుచేసింది

చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను సైనిక తిరుగుబాటు ద్వారా కూల్చివేసిన డొమినికన్ రిపబ్లిక్ హాండురాస్ ప్రభుత్వాల విషయంలో ఈ నిషేధం వర్తించవలేయాలని మొదట ఉద్దేశించారు కాని, ఉపసంఘం ఆమోదించిన తీర్మానం ప్రకారం, ప్రపంచంలో ఎక్కడైనా సైనిక తిరుగుబాటు ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకున్న ప్రభుత్వాల కన్నిటికీ ఇప్పుడు ఈ నిషేధం వర్తిస్తుంది

సాహిత్యోపన్యాసం

హైదరాబాద్, అక్టోబర్ 18

ఉస్మానియా ఆర్ట్సు కళాశాల తెలుగు సారస్వత సమితి నిర్వహిస్తున్న పరిశోధక పోవన్యాసములలో రెండవ ఉపన్యాసం ఈ నెల 21 వ తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు ఆర్ట్సుకళాశాల 17 నెంబర్ లో జరుగుతుంది డాక్టర్ దివాకర్ల వెంకటావధాని తమ పరిశోధక వ్యాసమైన "ప్రాచ్యన్నయ యుగము — నన్నయ భారతము" గూర్చి ప్రసంగిస్తారు.

అమ్మకపు పన్ను సలహాసంఘం పునర్వ్యవస్థీకరణ

హైదరాబాదు, అక్టోబర్ 18

1958 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్నుచట్టం, మరికొన్ని యితర వాణిజ్య పన్నులచట్టాల అచరణకు సంబంధించిన విభాగాలకు చెందిన విషయాలపై ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అమ్మకపు పన్ను సలహా సంఘాన్ని యీ క్రింది సభ్యులతో పునర్వ్యవస్థీకరించింది ఈ పునర్వ్యవస్థీకరణ రెండేళ్ళపాటు అమలులో వుంటుంది.

అధ్యక్షుడు వాణిజ్య పన్నుల శాఖ మంత్రి, కార్యదర్శి వాణిజ్య పన్నుల శాఖ ప్రభుత్వ కార్యదర్శి సభ్యులు శ్రీ పి. సుందరయ్య; ఎమ్. ఎల్. ఎ శ్రీ సి. రామయ్య చౌదరి ఎమ్.ఎల్.ఎ శ్రీ పి. విరభద్రరావు ఎమ్.ఎల్.ఎ శ్రీ రామదేవవాయక్, ఎమ్ ఎల్ ఎ శ్రీ టి రంగారెడ్డి ఎమ్ ఎల్ ఎ, శ్రీ లక్ష్మీకాంతరెడ్డి, ఎమ్ ఎల్ ఎ, శ్రీ ఎస్. వి. గంగరాజు, ఎమ్ ఎల్ ఎ శ్రీ ఎమ్. ఆనందం. ఎమ్. ఎల్. ఎ, శ్రీ ఎమ్. వెంకటబాలాయణ, శ్రీ ఎస్. హాయాయణప్ప. ఉరవకొండ అనంతపురం జిల్లా శ్రీ మోసెస్ ఎస్. మెహి, హైదరాబాదులోని రుబీ వాటరువేర్ స్టోర్స్ ప్రొపెయిటర్, హైదరాబాదులోని చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఆంధ్ర ప్రదేశ్ సమాఖ్యనుండి ఒక ప్రతినిధి, హైదరాబాదులోని కాయధాన్యాలు విత్తనాల వర్తకుల సంఘం నుండి ఒక ప్రతినిధి, విజయవాడలోని ఆంధ్రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుండి ఒక ప్రతినిధి వరంగల్లు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి, గుంటూరులోని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి

ఈదిగువ ప్రకటించిన వాణిజ్యపన్నుల శాఖకు సంబంధించిన అధికారులు గూడ యీ సంఘం సమావేశంలో పాల్గొంటుంది.

వాణిజ్య పన్నులకు సంబంధించిన రెవెన్యూబోర్డు వాణిజ్యపన్నులకు సంబంధించిన రెవెన్యూబోర్డు సంయుక్త కార్యదర్శి, వాణిజ్య పన్నుల డిప్యూటి కమిషనర్లు.

పార్టీలోకి మేధావులు, యువకులను ఆకర్షించాలి

కాంగ్రెస్ కార్యకర్తల శిబిరంలో ప్రముఖుల ప్రసంగాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18

కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవింపచేయవలసిన ఆవశ్యకతను విజ్ఞాన వేత్తలను యువకులను కూడా ఆకర్షించవలసిన అగత్యాన్ని గురించి పనివుడు ఉపన్యాసకులు. యిక్కడ ఫీల్ ఖానాలో కేటిరాత్రి సమక్షి జాతీయ అధ్యయన శిబిరం ప్రారంభోపన్యాసాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు

ఈ అధ్యయన శిబిరం ప్రజానీకానికి కాంగ్రెస్ కార్యక్రమాలను విధానాలను బోధించి, వాయకులను ప్రజలను సమీపితం చేసుందని ఈ శిబిర నిర్వాహకులు తెలుపుతున్నారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి (శ్రీ) కె ప్రభాకర్ నందరెడ్డి ఈఅధ్యయన శిబిరానికి ప్రారంభోత్సవం జరిపి మాట్లాడుతూ ఒక గట్టిపేపు మరీర్చోపన్యాసం చేస్తూ కాంగ్రెసు సంస్థ పర్వడిన నాటి పరిస్థితులను వివరించారు జాతీయ నేపథ్యంలో కాంగ్రెసు సంస్థ నిర్వహించిన ప్రముఖ పాత్రను ఆయన స్పష్టీకరించారు.

ఆయన ఉపన్యాసం కొనసాగిస్తూ కామరాజ్ పథకం యొక్క వైశిష్ట్యాన్ని గురించి యిలా చెప్పారు:

అనుభవ నిష్ఠులైన నాయకుల సహకారం కాంగ్రెసు సంస్థకు లభించేయటానికే కామరాజ్ పథకం అమలులోకి వచ్చింది ఈ వాదు కాంగ్రెసు సంస్థలో క్రియాశీలక సభ్యులనుకునే పెక్కుమందికి ఈ సంస్థ యొక్క కార్యక్రమాలు విధానాలు మొదలైన వాటిని గురించి గల పరిజ్ఞానం బహుస్వల్పం కాగా వారు కాంగ్రెసు సంస్థకు పైనపేర్కొనిన విషయాలను వివరించలేక పోతున్నారు వారికి ఈ విషయాలలో కులంకష పరిజ్ఞానం కలగించాలని పారుతిరిగి కాంగ్రెస్ లక్ష్యాన్ని ప్రజలకు మరి దగం చేయాలని యిప్పుడు సంకల్పించబడింది

కాంగ్రెసు సంస్థలో కామవర్గము మితవాద వర్గము ఉన్నాయనే భేదాలని అర్థరహితమని తిరస్కరించారు.

రాష్ట్ర రవాణా కార్మిక శాఖలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఉపన్యసిస్తూ, వ్యాపార సంస్థలలో ఉత్పత్తి చారులకు వినియోగ చారులకు మధ్య ప్రలోభాలు వున్నట్లుగానే ప్రజాప్రాయకులకు, ప్రజలకు మధ్య ప్రలోభాలు అవతరించారని చెప్పారు ఈ పరిస్థితిని తొలగించే శక్తి ప్రజలకు వాయకులకు మధ్య నన్నిహితత్వ మేర్పడదు. ఈ పరిస్థితిని పురస్కరించుకనే కామరాజ్ పథకం గురుతర ప్రాధాన్యత వహించింది.

ప్రారంభంలో, సమావేశకర్త శ్రీ కొత్తూరి శీతయ్య గుప్త ఎం ఎల్.ఎ అధ్యయన శిబిరం యొక్క ఆశయాలు వివరించి చెప్పారు మాజీ డిప్యూటి మేయరు శ్రీ కామారావు డోకిక సమావేశానికి అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య, యితర ప్రముఖుల వద్దనుండి వచ్చిన సందేశాలు శ్రీ నరహరిరావు చదివారు.

కార్పొరేషన్ భూముల కౌలు, విక్రయాలపై ప్రభుత్వ ఉత్తరువు

హైదరాబాదు, అక్టోబర్ 18 (ఎ. ఎస్. ఎస్)

కార్పొరేషన్‌కు చెందిన ఎట్టిభూమిని గాని లేక ఆస్తినిగాని ప్రభుత్వ అనుమతిని పొందకుండా కౌలుకు యివ్వడం లేక విక్రయించడం జరుపకూడదని మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒక ఉత్తరువును జారీ చేసింది.

కార్పొరేషన్ భూములను కౌలుకు గాని విక్రయమునకు యివ్వాలని కోరుతూ వచ్చిన అనేక దరఖాస్తులు యిప్పుడు కార్పొరేషన్ వద్ద లేక స్థాయీ సంఘం యెదుట ఉన్నట్టు పేర్కొనబడింది.

అనేక ప్రభుత్వ అవసరాల దృష్ట్యా ప్రత్యేకంగా స్కూలు భవనాల నిర్మాణానికి భూమి కావలసి ఉన్నందువల్ల ప్రభుత్వం మునిసిపల్ భూములను దరఖాస్తు దారులకు కౌలుకు గాని లేక విక్రయమునకుగాని యివ్వకూడదని నిబంధన చేయవలసి వచ్చింది

అంతేగాక, ప్రభుత్వ ఉత్తరువు అన్ని పరిధిని కార్పొరేషన్‌కు గాని లేక యితర కమిటీకిగాని వచ్చిన దరఖాస్తులను, పరిశీలన నిమిత్తం ప్రభుత్వానికి పంపాలి.

కార్మిక సంఘం సమోదా

హైదరాబాదు అక్టోబర్ 18

హైదరాబాదు కళ్ళుగల్లు పరిశ్రమ సమీపాలలో సమాన్ని కార్మిక సంఘాల చట్టం క్రింద సమోదు చేశారు ఈ సంఘం అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిగా (పేరు యితలు జి సంజీవరెడ్డి కోశాధ్యక్షుడు) క్యూ షెడ్ ఖాన్ గారలు వ్యవహరిస్తున్నారు.

ఆస్తి మార్పిడి పన్ను విధింపువల్ల కొత్త పరిశ్రమలపై భారం

గ్రామ పంచాయతీచట్టం నిబంధనల వర్తింపు నుండి మినహాయింపునకై అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18

తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో అసుల మార్పిడి, కాకట్టుల పైన శాతం పన్ను విధించడానికి గ్రామ పంచాయితీలకు అధికారమిస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయంవల్ల గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించాలన్న ప్రభుత్వ ఆశయానికే విఘాతం కలిగే అవకాశాలున్నాయి,

స్థిరాస్తిపైన పన్ను విధింపు, పరిశ్రమకు అవకాశం కల్పిస్తూ ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) 1964 గ్రామ పంచాయతీచట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనే నిబంధనలను రూపొందించింది.

నగర పరిసర ప్రాంతాలలో ఎవరైనా పరిశ్రమలు ఏర్పాటు చేయదలచినట్లయితే బ్యాంకులమంది తెచ్చేరుణం నుండి చాలా భాగం ఈ నిధి ధనికంగ గ్రామ పంచాయతికి చెల్లించ వలసి ఉంటుంది.

పరిశ్రమలు ఏర్పాటు చేయదలచిన వారు రాష్ట్రపై పైనాన్షియల్ కార్పొరేషన్ నుండో లేక బ్యాంకులనుండో రుణాలకింద తెచ్చుకోవలసి ఉంటుందన్న విషయం అందరికీ విదితమే.

కాకట్టు పన్నుతం ప్రయోజనమేనని పైనాన్షియల్ కార్పొరేషన్ రుణం మంజూరు చేయదు. అందుకు స్టాంపు డ్యూటీ కింద ఒకటిన్నర శాతం ప్రభుత్వం వసూలు చేస్తుంది.

ప్రభుత్వ ఇతోధిక ప్రోత్సాహాన్ని పురస్కరించుకొని చాలా మంది అనేక కొత్త పరిశ్రమలను స్థాపిస్తున్నారు కొత్త పరిశ్రమల స్థాపనకు ఉద్దేశించిన స్థలాలు నగర పరిసరాలలో ఉన్న మౌలాలీ, కూకట్‌పల్లి, బాలానగర్ ఉప్పల్ వంటి పంచాయ

యస్.యస్.యల్.సి. పరీక్షలకు ప్రైవేటుగా హాజరుకావడానికి బాలికలను అనుమతించాలి

రాష్ట్ర మహిళా విద్యామండలి అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18

ఎస్.యస్.యల్.సి. పరీక్షలకు బాలికలు ప్రైవేటు అభ్యర్థినులుగా కూర్చోవటానికి అనుమతించాలని, రాష్ట్ర మహిళా విద్యామండలి, రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

తెలంగాణా ప్రాంతంలో జరిగే హైస్కూల్ యస్.యస్.సి. పరీక్షలకు బాలికలు మహిళలు, ప్రైవేటు అభ్యర్థినులుగా కూర్చోవటానికి, లోగడ అనుమతిస్తోంది ఆంధ్రప్రాంతంలోఎస్.ఎస్.ఎల్.సి పరీక్షలకు ఆ విధంగా అనుమతించటం లేదు అని రాయలసీమ యూనివర్సిటీ, మెట్రిక్ పరీక్షలకు ప్రైవేటు అభ్యర్థులను అనుమతిస్తోంది.

మహిళా విద్యామండలి అభ్యర్థన మీద రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రా వెంకటేశ్వర యూనివర్సిటీల ప్రాంతాలలో స్త్రీ అభ్యర్థినులు యస్ యస్ యల్ సి పరీక్షలకు ప్రైవేటుగా హాజరయ్యేందుకు అనుమతిస్తూ గత మార్చిలో ఒక ఉత్తర్వును జారీ చేసింది.

ఆ ఉత్తర్వులపట్ల ఆంధ్రా వెంకటేశ్వర యూనివర్సిటీలు తెల్పినకొన్ని అభ్యంతరాలవల్ల దానిని యి తవరకు అమలు పరచడానికి వీలులేక పోయింది.

ఈ విషయంలో, యిద్దరు వైస్ ఛాన్సలర్లతోను సంప్రతించి, వచ్చే ఏప్రియల్ నుంచి స్త్రీలు ప్రైవేటుగా, యస్.యస్.యల్.సి. పరీక్షలకు కూర్చునే ఏర్పాటు చేయమని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి రాజు, పార్లమెంటు సభ్యురాలు, రాష్ట్ర మహిళా విద్యామండలి అధ్యక్షురాలు శ్రీమతి అమ్మన్న రాజాకోరారు వైస్ ఛాన్సలర్లను కూడా యీ విషయ లో అడ్డురావద్దని ఆమె కోరారు.

తెనాలి తాలూకా గ్రంథాలయాభివృద్ధి ప్రణాళిక

తెనాలి అక్టోబరు 18

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘము-తెనాలి శాఖా శాఖ కార్యనిర్వాహక వర్గ సభ్యులు 12వ తేదీ తెనాలిలో శ్రీ సూర్యదేవర రాజా అధ్యక్షతన సమావేశమై యీ క్రింది తీర్మానములు ఆమోదించారు.

ఈ సంఘం కార్యనిర్వాహక వర్గంలో [illegible] స్థానాలలో యీ క్రింది జాబితా కొఆప్ చేసుకొన్నారు: శ్రీ అప్పుడు రామిరెడ్డి పంచాయితీ బోర్డు ప్రసిడెంటు. తూము లూరు. శ్రీ వేదాంతం కృష్ణప్రసాద్ (కుంచవరం).

ఈ సంఘ కార్యనిర్వాహక వర్గ సభ్యులందరినీ వారివారి శాఖలలో వున్న గ్రంథాలయాన్ని పరిశీలించి, పునరుద్ధరించుటకు తోడ్పడవలసినదిగా కోరుతూ తీర్మానించటమైనది.

ఈ శాఖలూ శాఖలోవున్న ప్రతి గ్రంథాలయాన్ని యీసంఘములో సభ్యులుగా చేర్చించుటకున్నూ, ప్రతి గ్రంథాలయం నుండి సభ్యత్వ రుసుము క్రింద పది రూపాయలు వసూలు చేయుటకున్నూ తీర్మానించటమైనది ఈ సంఘ కార్యాలయాన్ని తెనాలిలో ఏర్పాటు చేయాలని తీర్మానించటమైనది.

ఈ శాఖా శాఖలో గ్రంథాలయోద్యమ వ్యాప్తికి ఉపకరించే విధంగా ఒక ప్రణాళికను తయారు చేయడానికి తీర్మానించటమైనది

పరంగల్ సినిమావర్కర్స్ యూనియన్

వరంగల్, అక్టోబర్ 18

సినిమావర్కర్స్ యూనియన్ సభ్యత్వ సమావేశం కౌన్సలర్ వంగూరు కృతులైన శ్రీ ఎల్ గండయ్య అధ్యక్షత న సమావేశం జరిగి అందు కార్యదర్శి నివేదికను, 1962-68 సంవత్సరపు లెక్కలను ఈ సభ్యత్వ సమావేశం పక్షగీకరించి ఆమోదించినది. ఈ కింది తీర్మానాలను పక్షగీకరించి ఆమోదించారు.

కొన్ని థియేటర్లలో యింతవరకు సరి ప్కారం కాకుండా మిగిలి పోయిన మ్యాట్నీ భత్యాలను పొందించడానికి గాను అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు అధికారం ఇస్తూ తీర్మానించటమైనది

కొన్ని థియేటర్ యజమానులు యింతవరకు 1962-63 సంవత్సరపు బోనసును పాటించలేదని దసరా దీపావళి పండుగలు వస్తూవున్నవి కాబట్టి థియేటర్ యజమానులు త్వరలో బోనసు ప్రకటించవలసినదిగా ఈ సమావేశం కోరినది.

తర్వాత ప్రధానకార్యదర్శి జి. చంద్రశేఖర్ కృతజ్ఞతలర్పించారు.

2 కొత్త బొగ్గు గనులు ప్రారంభం

కొత్తగూడెం అక్టోబర్ 18

పోనుగూడెం నంబర్ 8వ గనిలోను, రవీంద్రఖని నంబర్ 4వ గనిలోను, రెండు కొత్త బొగ్గుగనులకు, తెల్లం వల్లి గనుల డివ్యూటీ జనరల్ మాలే జరు శ్రీ వి. యల్. కాశ్యాండే యిటీవల ప్రారంభోత్సవం చేశారు.

1965-66 జాబితా 61 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిలక్ష్యాన్ని సాధించటానికి యీ కొత్త గనులు తోడ్పడతాయని, శ్రీ కాశ్యాండే అన్నారు.

దేశ అవసరాలు దృష్ట్యా పారిశ్రామికాభివృద్ధి అనివార్యం

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

తిన్సుకియా, (అస్సామ్) అక్టోబర్ 18 (పి టి ఐ) ఇండియాలో అధిక జనాభా, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచవలసిన అగత్యం దృష్ట్యా సత్వర పారిశ్రామికీకరణ అవశ్యమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ అన్నారు.

అస్సాం రాష్ట్ర ఉత్పాదక మండలి తృతీయ వార్షిక సమావేశానికి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం జరుపుతూ, పరిశ్రమల అభివృద్ధి నవతీపన విధానానికి విదర్శనమనీ రెండవ దశ ఏళ్ళ విదేశీపాలనఫలితంగా మాంద్యంగా ఉన్న ఆర్థికరంగాన్ని అభివృద్ధి పరచడానికి పారిశ్రామికాభివృద్ధి అత్యావశ్యకమని ఆయన అన్నారు.

ప్రభుత్వంపైన వెంకట్రామాఅండ్ కో దావా కొట్టివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజాంబాదు, అక్టోబర్ 18

పాఠ్య పుస్తక ప్రచురణకులు. వెంకట్రామా అండ్ కో వారు. ప్రభుత్వం నిర్ణయించిన పాఠ్యపుస్తకాలకు రాయల్టీగా యిచ్చిన 22 వేల రూపాయలను వాపస్ యివ్వవలసిందంటూ చేసిన దావాను నిజాంబాదు, 8 అడిషనల్ జడ్జి శ్రీ ఎ. వెంకటయ్య ఖర్చులతో సహా కొట్టివేశారు. 1958-59 సంవత్సరంలో పాఠ్య పుస్తకాల మీద ప్రభుత్వం యిచ్చిన తగ్గింపు ధరలే 1959-60లో కూడా వర్తించాలని 1959-60లో రాయల్టీ కూడా తగ్గింపు ధరల మీదే ఆధారపడి వుండాలని కంపెనీవారి వాదం జడ్జి యీ వాదాన్ని అంగీకరించలేదు ప్రభుత్వం యిచ్చిన తగ్గింపు ధరలు 1958-59 సంవత్సరానికే వర్తిస్తుందని అన్నారు.

వెంకట్రామ అండ్ కో తరపున శ్రీ దిమూర్యనారాయణ ప్రభుత్వం తరపున శ్రీ వి. యస్. అశోక్ వాదించారు.

పాకిస్తాన్ దురాక్రమణపై పుస్తక ప్రచురణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

కాశ్మీరుపై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను గురించి రేడియో, సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రచురణల విభాగ విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శాఖకు విదేశీ విభాగం తగ్గపున కొత్తగా ఒక చిన్న పుస్తకం ప్రచురించింది కాశ్మీరుపై పాకిస్తాన్ ఎలా దురాక్రమణ జరిపింది ఈ పుస్తకంలో వివరంగా అందరికీ తెలిసేలా వ్రాశారు.

1948లో పాకిస్తాన్ కాశ్మీర్ పై జరిపిన దురాక్రమణను గురించి భారత దేశం సమితికి చేసిన ఫిర్యాదును పురస్కరించుకొని సమితి ఒక సభ్యుని ఇండియా పాకిస్తాన్‌కు పంపింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం నుంచి పాకిస్తాన్ తన సైన్యాలను ఉపసంహరించుకొన్నప్పుడు కాశ్మీర్‌లో జనాభా పునర్విభజన ఎలా జరుగవలసి ఉంటుంది అనంశం సూచించింది. ఈ విషయాలు ఈ పుస్తకంలో స్పష్టంగా వివరించారు

పాకిస్తాన్ ఒక వంక తమ దేశ ప్రజలకే స్వాతంత్ర్యం లేకుండా చేస్తూ, భారత దేశంపై చైనా దురాక్రమణకు మద్దతు ఇస్తూ మరొక వంక కేవలం కాశ్మీర్ ప్రజలపట్ల తమకున్న పాన భూతి వల్లనే కాశ్మీర్ కొరకు యుద్ధం చేస్తున్నట్లు చెప్పుకోవటమన్నది కాని ఇ కవటబాటకానికి ప్రయత్నం మోసపోదు

కాశ్మీరులో చైనా, పాకిస్తాన్ సైన్యాల ఆక్రమణ క్రింద ఉన్న ప్రాంతాలను వివరించే ఒక భౌగోళిక పటం కూడా ఈ పుస్తకంలో చేర్చారు ఇందులో ప్రచురించిన మరో భౌగోళిక పటంలో సింధునదీ పరివాహ ప్రాంతంలోని నదులను కాలువలను, పట్టణాలను, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్ర పరిధులను గుర్తించారు.

బెంగాల్ ఆహారపరిస్థితి

కేంద్ర మంత్రితో పి.యస్.పి నాయకుల చర్చలు

కలకత్తా అక్టోబర్ 18 (పి టి ఐ)

పశ్చిమ బెంగాల్ ప్రజా సోషలిస్టు పార్టీకి చెందిన ఒక ప్రతినిధివర్గం కేంద్ర ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ యం థామస్‌ను కలుసుకుని బెంగాల్ లో ఆహార పరిస్థితిని గూర్చి చర్చించారు రాష్ట్ర పార్టీ చైర్మన్ శ్రీ మనీల్ దాస్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

ఆహారధాన్యాల పంపిణీపై గట్టి అజమాయిషీ ఉండాలని, ప్రైవేటు వ్యాపారాన్ని మధ్యదళారులను అంత మొందించాలని, ఆహారధాన్యాలవ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని వారు మంత్రిని కోరారు.

ప్రభుత్వం ఈ ప్రతిపాదనల గురించి పరిశీలిస్తున్నదని మంత్రి శ్రీ థామస్ ప్రతినిధివర్గసభ్యులకు చెప్పినట్లు తెలుస్తున్నది

తమపార్టీకి చెందిన కార్యకర్తలు అక్రమనిల్వలను బయటకు లాగడంలో నిమగ్నులై ఉన్నారని పార్టీ ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

విజయవాడపోస్టాఫీసులో రు.1500 గల్లంతు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ అక్టోబర్ 18

స్థానిక హెడ్ పోస్టాఫీసులో మనియార్డరు కౌంటరు. వద్ద పెట్టెలో పెట్టిన 1500 రూపాయలు యీ నెల 15వ తేదీ సాయంకాలం మాయమయ్యాయి. పోస్టు మాస్టర్ యీ విషయాన్ని పోలీసులకు తెలియ జెయ్యగా, క్రైమ్ బ్రాంచి ఇన్ స్పెక్టర్ శ్రీ జగన్నాథం, అసిస్టెంట్ మూవరింగ్ ఇంటెండెంట్ శ్రీ జగన్మోహన్ హుటాహుటిని అక్కడకు వెళ్ళి, పోస్టాఫీసులో ఉన్న ఉద్యోగులను, యితరులను పోదా చేశారు.

మనియార్డర్లను తీసుకోవటం పూర్తయిన తరువాత రొఖ్ఖాన్ని కేషియర్ కు అప్పచెప్పేటానికి లెక్కపెట్టుకు టూ మనియార్డర్లగుమాస్తా శ్రీ భావన్నారాయణ యీ లోటును కనుగొన్నాడు. భావన్నారాయణ ప్రక్క పెట్టెలో కట్టకట్టి పెట్టుకున్న వందవది రూపాయి నోట్లు వందఐదురూపాయి నోట్లు, కనుపించ లేదు వెంటనే అతడు యీ విషయాన్ని పోస్టుమాస్టరుకు తెలియజేశాడు. చిలకలపూడిలోని పోస్టాఫీసుల సూపరింటెండెంటుకు కూడా యీ విషయం తెలియ జేయగా ఆయన కూడా విచారణ జరపటానికి యిక్కడకు వచ్చారు.

ఇయట వారెవరు పోస్టాఫీసులోకి వచ్చే అవకాశంలేదు. ఈ విషయంలో యింకా దర్యాప్తు జరుగుతోంది.

అప్పీలుగడువు పూర్తి కాకముందే ట్రిబ్యునల్ తీర్పు అమలు

సంగారెడ్డి మునిసిపల్ కమిటీలో సభ్యుల అభ్యంతరం తోసివేత

(ఆంధ్రభూమి విలేకరి)

సంగారెడ్డి, అక్టోబర్ 18

సంగారెడ్డి మున్సిపల్ కమిటీ సమావేశం, యీ నెల 16 వ తేదీన చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఎజండాలోని అంశాలను చర్చించేముందు, శ్రీ మల్లారెడ్డి అనే సభ్యుని సమావేశానికి వీలువ సందుకు ఏడుగురు సభ్యులు అభ్యంతరం తెలియజేశారు. శ్రీ మల్లారెడ్డి ఎన్నిక చెల్లదంటూ యీ నెల 9 వ తేదీన ట్రిబ్యునల్ తీర్పుయిచ్చింది.

మునిసిపల్ చట్టం ప్రకారం ట్రిబ్యునల్ తీర్పు 30 రోజుల వరకు అమలులోకి రావస్సిటికీ, సభ్యుని సమావేశానికి వీలువకుండా చైర్మన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించారని సభ్యులు విమర్శించారు. చైర్మన్ యీ అభ్యంతరాన్ని త్రోసివుచ్చారు.

మెజారిటీ వోటుతో కమిటీ గత సమావేశపు కార్యక్రమాన్ని ఆమోదించలేదు. బడ్జెట్ ను తయారుచేయడానికి ఐదుగురు సభ్యులతో ఉపసంఘాన్ని నియమించారు.

తహపుజె ఉర్దూ సమావేశం

హైదరాబాద్, అక్టోబర్ 18

(ఎ.ఎన్.ఎస్) తహపుజె ఉర్దూ సమావేశ ఆహ్వాన సంఘం నిన్న సమావేశమై నగర మేయర్ శ్రీ బషీర్బిలాల్ గుప్తను ఆహ్వానసంఘాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశానికి మెదక్ జిల్లా పరిషత్తు ప్రెసిడెంటు శ్రీ ఎం. భాగారెడ్డి అధ్యక్షత వహించారు.

రాబోయే డిసెంబరు నెలలో ఈ సమావేశం యిక్కడ జరుగుతుంది.

ఉపాధ్యక్షులుగా ఎగువసభ సభ్యులు శ్రీ అబూ యూసఫ్ ప్రొఫెసర్ అలం లండ్ మిరిని, కార్యదర్శిగా శ్రీ సయ్యద్ [illegible] అలీని. కోశాధికారిగా శ్రీ [illegible] ముదిరాజీని, సమావేశ కార్యకర్తగా శ్రీ మంజూర్ హుసేన్‌ని ఎన్నుకున్నారు.

సంగీత సాహిత్యాల పరస్పర సమన్వయం

భమ్మంసభలో కవిసామ్రాట్ వివరణ

(ఆంధ్రభూమి విలేకరి)

భమ్మం, అక్టోబర్ 18

కవిత్వం ఏభావమూలకంగా దేన్పబడుతుందో ఆభావంలో చదివి అందలి ఔత్కృష్ట్యాన్ని గ్రహించాలి కాని ఇతర భాషల్లో అనువదించబడిన గ్రంథాల వల్ల అందలి శబ్దవృత్తి ప్రయోగాచాతుర్యం శిల్పాకర్షణ అంతమాత్రం తెలిసిరాదు దని కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ప్రకటించారు.

ఆంధ్రకవిత్వం మొత్తం ధ్వన్యాత్మక సంగీత ప్రధాన లక్షణ లక్షితమైనట్టిది అట్టి సంగీతాన్ని యితర భాషలోకి తర్జుమా ఎల్లా సంభవిస్తుంది? యిప్పటికే మన కవిత్వ సంపద ఎంతో తరగిపోయింది స్వర సంగీత ప్రధానమైన దేశకవిత్వంపదిలపడినట్లు లేదు ప్రమైపోయ యింది దేశాలకి తిరనినట్టుం అనే స్థానికి శ్రీ వేంకటేశ్వరాలయ అవధానంలో 14వ తేదీన జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పేర్కొన్నారు.

ఈసభను భమ్మం భారత సాహిత్య కళాపరిషత్ మరియు దేవస్థాన ట్రస్టు కమిటీ, జిల్లా రచయితల సంఘంవారు సమష్టిగా ఏర్పాటు చేశారు జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ డి గోవిందరాజులు పాయుడు అధ్యక్షతవహించిన ఈ సభను జిల్లా కలెక్టరు శ్రీ అనిల్ల నియోగ్ పాల్గొనింపజేశారు.

శ్రీ సత్యనారాయణ యింకా యిలా అన్నారు;

"దేశంలో ప్రాచీన కవిత్వం పోతే భాష మృత పాయం అవుతుంది. దేశకవిత్వంలో అపూర్వమైన రాగపదకు లెక్కో ఉన్నాయి అనిపూర్తిగా విలుప్తమయిపోయాయి. నేను యిటీవల కొన్ని పదకుల్ని రేడియో వారికిఅంద జేశాను

"దేశరాగ పదకుల్ని సినిమాలవాళ్ళు చాలవరకు సద్వినియోగం చేశారు. వీధి నాటకాలవాళ్ళు మరి కొన్ని, పద్యం చదవడంలో అర్థస్పష్టత పోయింది పాటకాలవాళ్ళు బహు శోచనీయంగా పాడుతున్నారు. తెలియని విద్యార్థులకు నూనూ, కళాసంస్కృతిని తెలుసుకుందామన్నా జీజానుపులు జోటి మన విద్యాసంస్థల క్రమక్రమంగా లేకుండా పోతున్నారు ఇంకో యాభై సంవత్సరాల తరువాత మనం ఏమౌతామో ఎలా ఉంటామో అనూహ్యం.

కావ్యశిల్ప రచనాపద్ధతిని వివరిస్తూ, శ్రీ సత్యనారాయణ కావిత్వం చాల మందికి అర్థంకాదని చెబుతారు అందు పూర్వకావ్యాలు చదువుకున్న ఓపిక లేని వారికి శాస్త్రజ్ఞాన, పరిశీలనాశీలత కాత్పర్య బుద్ధులు లేనివారికి మహా కావ్యాలు అర్థంకావు అన్నారు మన కవిత్వంలో అంతులేని శిల్పాలంకార సంపద ఉంది ఇతర భాషల్లో నూ ఉంది కాని అవద్ధతి వేరు. ఈ పద్ధతి వేరు. గమ్యం పరమార్థం ఒక్కటే గమనంలో భేదం ఉంది. అది అలా ఉంచండి మన వాగర్థకత వేదాది పురాణాల్లో విహితమైనది. అది మన కావ్యాల్లో ప్రతిబింబిస్తూ ఉంటుంది. తెలుగుభాషను మించిన భాష ఆపేక్షశీలాచరణంలో లేదు పృథివిలో సంస్కృతం తరువాత స్థానం ఆక్రమించగలిగేది ఆక్రమించేది ఒక్క తెలుగు తప్ప మరొక్కటి లేదు. అతరాలకు ఉత్పత్తిస్థానాలు సంస్కృతంలో ఉన్నాయి. సమాసంలోని రాగిణీయకత మనకు బాగా తెలుసుకుంటుంపదాయం చదువుతే జగద్రోహం అవుతుంది అలాంటి దుస్థితికి మరం రాకూడదు అని శ్రీ సత్యనారాయణ నుడివారు

సభను ప్రారంభిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ యం. అనిరుధులా నయీద్ "ఈ యుగపు తెలుగు సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణ గారికి ప్రముఖమైన స్థానం ఉన్నది. ఆయన చేపట్టి పాదించిన సాహిత్య ప్రక్రియ ఆభావలో లేదని స్పష్టమవుతున్నదిజాతీయసమైక్యత కృషి ముమ్మరంగా జరుపుతున్న ఈ సందర్భంలో ఇలాంటి జాతీయ మహాకవులను సన్మానించి గౌరవించడం ఎంతైనా అవసరం అన్నారు.

సాహిత్య భూషణ శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు శ్రీ సత్యనారాయణ గారిని పరిచయంచేస్తూ విశ్వసంస్కృతికి ఆధారభూతమైన భారత మహాసంస్కృతిని ఉర్జించుకొన్న శ్రీ విశ్వనాథ యావత్పదంతకవిగా అభివర్ణించడంలో అతిశయోక్తి లేదన్నారు. అపరిమితమైన జ్ఞాన్యయ, ప్రపంచకల్పన జేసి అపూర్వమైన సౌందర్యాన్ని ఆవిష్కరించిన ఈ కవి తెలుగు కవి కావడం మన అదృష్టం. వీరి ఏ రచనచూసినా పరమానందం కలుగుతుంది, ఈనాటి సభ చరిత్రాత్మకమైనది. అన్నారు.

శ్రీ కవిరాజమూర్తి ప్రసంగిస్తూ నిశ్చయంగా శ్రీ విశ్వనాథ కవి అన్న శబ్దానికి అన్నివిధాలా అర్హుడు. కవి అంటే వెనుక ఋషిఅన్న దేఅర్థం. మనది ఋషి సంప్రదాయం. విశ్వనాథకవి అనండి, మహాకవి అనండి, విశ్వకవి అనండి, ఏమన్నా ఈయన అర్థమైన కవి తెలుగుభాషకు కాదు అన్ని భాషలకూ కవే. ఆయన యావత్ర పంచస్థాయికి చెందినవారవడంలో అతిశయోక్తిలేదు....అన్నారు.

శ్రీ హీరాలాల్ మోరియా మాట్లాడుతూ, ప్రాచీన సంస్కృతి ప్రాభవ గరిమగల ఈయన ప్రతిభ అసాధారణమైనది. సముద్ర గాంభీర్యం తరచిబాగుర్తి ఉన్నట్లే విశ్వనాథకవి ప్రతిభ అంతగంభీరమైనది వీరు జానపద కల్పవృక్షం కోరినవన్నీ ఇవ్వగలదు సంప్రదాయబద్ధుడు. అంతకారణ శుద్ధుడు అయినవాడికి ఈ కల్పవృక్షంలో కామితార్థాలన్నీ అభిస్తాయి సందేహంలేదని శ్రీ మోరియా తమ ప్రసంగం ముగించారు.

శ్రీ కొలిపాక మధుసూదనరావు సత్యనారాయణగారిని గురించి ప్రసంగించారు.

సభాధ్యక్షుడు శ్రీ గోవిందరాజులు పాయుడు మాట్లాడుతూ, శ్రీ విశ్వనాథ వారితో తమకున్న పూర్వపరిచయాన్ని గుర్తుకు తెస్తూ వారి సమక్షంలో సాహిత్య విషయకంగా మాట్లాడటం పాపసం మాత్రమే ఈ మహాకవి పట్టం దెల్లా బంగారం చేసుగల రసవిద్దుడు భారత సంస్కృతిని తిరిగి చుకొని ఆ సంస్కృతి పరిరక్షణకు బద్ధకంకణుడైన విశిష్టమూర్తి అన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టు కమిటి కార్యదర్శి శ్రీ చంద్రశేఖరం గుప్త అధ్యక్షతవహించిన ఈ సభను సమర్పిస్తూ వందన సమర్పణలాడుతూ సత్యనారాయణ గారు తెలిపారు. ఇదే సందర్భంగా ప్రముఖ కవయిత్రి శ్రీమతి అయ్యదేవర అనూయాదేవి రాసిన "తరంగ మాలిక" అను గ్రంథాన్ని శ్రీ విశ్వనాథ వారికి అంకితంచేసి రు.116/-బహుమతిగా ఇచ్చారు.

శ్రీ విశ్వనాథ యిక్కడి కార్యక్రమాలు బాగా జరుపుతున్న కార్యకర్తలను అభినందిస్తూ వారిని ఆశీర్వదిస్తున్నారు. అనంతరం కల్పవృక్షంలోని కొన్ని ముఖ్యఘట్టాలను మనూరు రెండు గంటలపేపు శ్రావ్యంగా గానంచేశారు.

ఈ సభను వర్ణనచేస్తున్న గాయకి పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతీస్వాములవారు శ్రీ సత్యనారాయణ ప్రతిభా వ్యుత్పత్తులను, పాండిత్య ప్రభావాన్ని ప్రశంసిస్తూ, వీరు ప్రాసిన రామాయణ కల్పవృక్షం అపూర్వమైనదనీ, తెలుగులో యిలాంటి కావ్యం యింతవరకు లేదని అన్నారు. వాల్మీకి తన కావ్యంలో ఊహ్యాలు, గ్రాహ్యాలుగా ఉంచిన శిల్పాద్యంశాలు శ్రీ సత్యనారాయణ గారి ప్రతిభచే పర్యాంగరమ్యంగా చేశారని అన్నారు.

శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు కృతజ్ఞతలతో సభముగిసింది.

'ప్రణాళికాసంఘం నిరుపయోగమైనదనడం సబబుకాదు'

కేంద్రమంత్రి విమర్శలపై శ్రీ భగత్ ఖండన

పాట్నా, అక్టోబర్ 18 (పి. టి. ఐ)

ప్రణాళికాసంఘం ప్రయోజనరహితమైనదని చెప్పడం సబబు కాదనీ, ప్రణాళికా సంఘానికి, ప్రభుత్వానికి మధ్య ఎట్టి భేదాభిప్రాయాలు కావని కేంద్ర ప్రణాళికాశాఖమంత్రి శ్రీ బలిరామ్ భగత్ గతరాత్రి ఇక్కడ చెప్పారు.

పాట్నా మున్సిపల్ కార్పొరేషన్ పౌర సన్మానానికి శ్రీ భగత్ సమాధానం ఇస్తూ, ప్రణాళికాసంఘం గురించి ప్రధానిగారు (నెహ్రూ) ఇటీవల వెలిబుచ్చిన అభిప్రాయాలకు కొందరు పత్రికాధ్యక్షులు తెలుపుతున్నారని విమర్శించారు.

జగిత్యాల గ్రామ వలంటీర్ దళం కృషి

జగిత్యాల, అక్టోబర్ 18

గ్రామ వాలంటీర్ దళంలో 1598 మంది, కార్మికరక్షణ బ్యాంకులో 24682 మంది సభ్యులు ఉన్నారని, లక్ష్యాల ప్రకారం వరుసగా 31 శాతం, 90శాతం సభ్యులు వున్నారని, జగిత్యాల సంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ డి. శేషాపతి రావు తెలియజేశారు.

గ్రామ వాలంటీర్ దళం, కార్మిక రక్షణ బ్యాంక్ సభ్యులు కలసి గత నెలలో, మోరెపల్లి గ్రామంలో మంచి నీటి బావి పనిని పారంభించారు. ఇంత వరకు 240 రూపాయల విలువగల పనిని పూర్తిచేశారు.

గ్రామ వాలంటీర్ దళం సభ్యులు జగిత్యాలలో 200 ఫలవృక్షాలను నాటారు.

హనుమాజీపేట గ్రామంలో, 2 వేల రూపాయల విలువగల స్కూలు భవనాలను స్థానిక ప్రజల సహాయంతో నిర్మించారు.

మిర్యాలగూడెంలో వైదిక ధర్మప్రచారం

మిర్యాలగూడెం, అక్టోబర్ 18

రాబోవు పరాభవ సంవత్సరమున 18వ తేదీ నుండి 27 వరకు మిర్యాలగూడెం శివాలయంలో అర్యసమాజము వారిచే వైదిక ధర్మప్రచారం జరుగుతుంది ఈ సందర్భంలో పండిత గోపదేవ్ శాస్త్రి ప్రవచనాలు చేస్తారు 27వ తేదీ ఆదివారం సాయంకాలం 3-30 గంటలకు ప్రణవధ్వజము ఊరేగింపు జరుగుతుంది

ఏజెన్సీ ప్రాంతాలలో ముఠాదారీ పద్ధతి రద్దుకు చట్టం

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నటు రాష్ట్ర అబ్కారీ మంత్రి వెల్లడి

కాకినాడ, అక్టోబరు 18 పి టి ఐ

ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ముఠాదారీ పద్ధతిని రద్దుచేయడానికై ఒక శాసనం చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు రాష్ట్ర అబ్కారీ, మద్య నిషేధం సాంఘిక సంక్షేమం శాఖల మంత్రి శ్రీ యం ఆర్. అప్పారావు నిన్న ఇక్కడ విలేకరులకు తెలియచేశారు.

విశాఖపట్నం జిల్లాలోని కొండదొరలలో కాఫీతోటల పెంపకం పెంచాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నదని, ఈ పథకం అమలు జయప్రదమైతే తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలకు విస్తృతం చేసే అవకాశమున్నదని ఆయన చెప్పారు.

నీరా దుకాణాల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నదన్న అభిప్రాయాన్ని రాష్ట్రమంత్రి శ్రీ యం ఆర్. అప్పారావు వ్యక్తంచేశారు నీరా ద్వారా దక్కిన ఉత్పత్తిచేసే కర్మగారం విడదలోలో జాగురూకతతో పనిచేస్తున్నదని ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ సమీక్షయితో ఇదే మాదిరి మరి రెండు యం జాగారాలు మాజీవిడు లేపాలెం దు ఏర్పాటుచేసే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వ పరిశీలో ఉన్నదన్నారాయన మద్యనిషేధ శాఖ రాష్ట్ర మంత్రి శ్రీ యం ఆర్. అప్పారావు నిన్న జిల్లా హరిజన హాస్టల్ ను సందర్శించారు.

శ్రీ పురందరదాస కృతుల ప్రకటన

రజతోత్సవ కమిటీ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 18

శ్రీ పురందరదాసు రచించిన వివిధ కృతులు పరిష్కరించి వ్యాఖ్యానంతో ప్రకటించాలని శ్రీ పురందరదాస రజతోత్సవ కమిటి నిర్ణయించింది.

"పూజాతత్వం" వివిధ గ్రంథాలలో శుక్రవారం నాడు విడుదల చేస్తారు హైదరాబాద్ లోని కర్ణాటక సాహిత్య మందిరంలో (బిడంగపల్లి) జరుగనున్న "వాదహాబ్బ" ఉత్సవంలో పై గ్రంథాన్ని డాక్టర్ జి. ఎస్. కేలీకోటి ఎం. పి. ఆవిష్కరిస్తారు.

అజల కర్ణాటక చతుర్థ శత జయంత్యుత్సవ కమిటి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

ప్రభుత్వ ధనదుర్వినియోగ నేరంపై గ్రామముననుబరు 3 నెలలు శిక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, అక్టోబరు 18

గోకిలవల్లి గ్రామముననుబరు శ్రీ యడవల్లి వెంకట్రావమ్మ, గ్రామస్థుల వద్ద వసూలుచేసిన భూమి శిస్తులో 2,265 రూపాయలు దుర్వినియోగ పరిచాడన్న నేరంపై ఏలూరు మున్సిఫ్ మేజస్ట్రేటు 3 మాసాలు శిక్ష విధించారు.

సర్క్యులేషను పెరుగుదలలో తెలుగు పత్రికలకు అగ్రస్థానం

గత సంవత్సరం పత్రికా రంగం విశేషాలు

హైదరాబాదు, అక్టోబరు 18

మన దేశంలో నిరుడు పత్రికల సర్క్యులేషను పెరుగుదల విషయంలో ప్రథమ స్థానం తెలుగు పత్రికలే లభించింది పత్రికల రిజిస్ట్రారు కార్యాలయం 1962వ సంవత్సరానికి విడుదల చేసిన వార్షిక నివేదికలో తెలుగువార్తా పత్రికల సర్క్యులేషను రేటు అన్ని పత్రికలూ కలిపి 1961సర్క్యులేషనుకంటె, సూటికి 11 4 వంతులూ, గుజరాతి పత్రికల సర్క్యులేషను సూటికి 11 8 వంతులూ పెరిగినవని తెలుస్తున్నది. అదే విధంగా సర్క్యులేషన్ పెరుగుదలకు తమిళ పత్రికల విషయంలో సూటికి 9 2వంతులూ ఉర్దూపత్రికల విషయంలో సూటికి 9వ తులూ మళయాళం పత్రికల విషయంలో సూటికి 7.9 వంతులుగానూ వున్నాయి సెళలాపా పత్రికల్నొంటి సర్క్యులేషనూ పెరిగినదనే చెప్పాలి. వార్తాపత్రికలు, యితర పత్రికల సంఖ్య పెరుగుదల విషయంలో ఆంధ్ర ప్రదేశ్ పెద్ద దెబ్బతిన్నది బాలురు తెలుగు దినపత్రికలు నిల్చిపోయాయి. పై రెండింటికీ రెండు ముఖ్య కారణాలు కనిస్తున్నాయి 1962 ప్రారంభకాలం, దేశంలో జనరల్ ఎన్నికల సంరంభం ఎక్కువగా వున్న కాలం. వివిధరాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగించడంవల్ల పత్రికలక

యుద్ధ ప్రమాదాన్ని తగ్గించడానికి ఇతోధిక కృషి

టిటో-కెన్నెడీ సంయుక్త ప్రకటనలో ఉద్ఘాటన

వాషింగ్‌టన్, అక్టోబర్ 18 ఏ.ఎఫ్.పి

ప్రెసిడెంట్ కెన్నెడీ యుగస్లావియాలో పర్యటించడానికి తమ ఆహ్వానాన్ని అంగీకరించారని ప్రెసిడెంట్ టిటో నిన్న కెన్నెడీతో చర్చలు జరిపిన తరువాత ప్రకటించారు.

కెన్నెడీతో చర్చల తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రాపంచిక దేశాలు సంప్రదింపులు, పరస్పర అవగాహనల మార్గాన్నే అనుసరించాలన్న అభిప్రాయానికి అలవ్యంగానైన వారాగలిగాయని ప్రెసిడెంట్ టిటో అన్నారు.

సంయుక్త ప్రకటన

యుద్ధ ప్రమాదాన్ని తగ్గించడానికి సమస్త శాంతి స్థానాలకు ప్రాతిపదికగా పరిమిత నిరాయుధీకరణకు ప్రపంచ దేశాల సహాయంతో నిశ్చయాత్మకంగా కృషి సాగించడం ద్వారా అభివృద్ధి పొందించ వచ్చునన్న విశ్వాసాన్ని ఉభయ దేశాల అధ్యక్షులు తమ సంయుక్త ప్రకటనలో వెలువరచారు.

కాశ్మీర్ రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు కొత్త ప్రధాని సంకల్పం

శ్రీనగర్, అక్టోబర్ 18 (పి.టి.ఐ)

కాశ్మీర్ రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించడానికి తమ ప్రభుత్వం కొన్ని పరిపాలనలను గూర్చి యోచిస్తున్నట్టు కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులామ్ మహమ్మద్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రధానిగా పదవీ స్వీకారం చేసిన తరువాత మొట్టమొదటిసారిగా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆ పత్రికా ప్రకటనలు తుదకు పరూపం దాల్చేదీ ఇప్పుడిప్పుడే చెప్పలేనని, అవినీతి పరులైన వారిని ప్రభుత్వంలో నుండి తొలగించడం జరుగుతుందని ఆయన అన్నారు.

పెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషిచేయకలదని కూడా ఆయన అన్నారు.

పోలెండ్‌లో అమెరికా దౌత్యోద్యోగులపై ఆరోపణల ఖండన

వాషింగ్‌టన్, అక్టోబర్ 18 (రాయిటర్)

పోలెండ్ నుండి నిష్కమించవలసినదిగా పోలీస్ అధికారులు ఆదేశించిన ఇద్దరు అమెరికన్ సైనిక సహాయకులు ఎట్టి "అక్రమచర్యలలో" పాల్గొనలేదని అమెరికా విదేశాంగశాఖ నిన్న ప్రకటించింది.

వార్సాలోని అమెరికా రాయబారి కార్యాలయం వౌఖాదళ వ్యవహారాల సహాయకుడు కమాండర్ జేమ్స్ బిక్స్టర్, సైనిక సహాయకుడు జర్జ్ డ్యూర్ స్టెఫాన్క్ పోలీస్ పొరులనుండి సమాచారం పుచ్చుకున్నారని ఆరోపించడం జరిగింది.

సింగరేణి, విద్యుచ్ఛక్తి కేంద్రఉద్యోగుల 'నిరసనవారం'

కొత్తగూడెం, అక్టోబర్ 18

సింగరేణిగనుల విద్యుచ్ఛక్తి కేంద్రయాజమాన్యవర్గం, అంగీకరించికూడా బోనస్సాహక బోనస్ ఇవ్వనందుకు నిరసనగా, సింగరేణి గనుల మజ్దూర్ సంఘ్ యిచ్చిన పిలుపును పురస్కరించుకుని విద్యుత్ కేంద్ర వర్కర్లు యీనెల 16వ తేదినుంచి 22వ తేది వరకు "నిరసనవారం" జరుపుతున్నారు. పనిపాటలకు అప్పటికీ బోనస యివ్వకపోతే సమ్మెచేయడానికికూడా వారు నిశ్చయించుకున్నారు.

కలకత్తారాజభవనం ముందు ప్రజల బైఠాయింపు సమ్మె

కలకత్తా, అక్టోబరు 18 (పి.టి.ఐ)

సరసమైన ధరలకు బియ్యం విక్రయించాలని కోరుతూ వందమంది ప్రజలు ఇక్కడ రాజభవన్ ఎదుట 24 గంటల పాటు బైఠాయింపు ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనంలో పి.యస్.పి. శాఖకు చెందిన కొందరు సామ్యవాదులు పాల్గొన్నారు. కమ్యూనిస్టు పార్టీకి చెందిన రెండు వర్గాలు వేర్వేరుగా పాల్గొన్నాయి.

పోలీసులు 144 సెక్షన్ విధించిన స్థలంవద్ద ప్రదర్శనలను నిలిపివేశారు. ప్రదర్శకులంతా నిషిద్ధ స్థలాన్ని వదలి పక్కన కూర్చున్నారు.

హైదరాబాద్, అక్టోబర్ 18

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర రవాణా సంస్థను దిగువ సభ్యులతో పునర్వ్యవస్థీకరించింది - ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ అధ్యక్షుడు అదనపు చీఫ్ ఇంజనీర్ (రహదారులు) అధికార సభ్యుడు) పోలీసు కమిషనరు (అధికార సభ్యుడు) శిక్షణ పొందుతున్న ఇద్దరు సభ్యులు అడ్వొకేటు, శ్రీ రాకుళం (అనధికార సభ్యుడు).

ఒక కోటి నలభైలక్షల మందికి ఉద్యోగాలు

మూడవ ప్రణాళికా కాలంలో లభించే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (పి.టి.ఐ.)

తృతీయ పంచవర్ష ప్రణాళికలోని మొదటి మూడేళ్లలో సుమారు 40 నుండి 45 లక్షలవరకు ఉద్యోగాలు లభించగలవని అంచనా వేసారు పరిమాణ ప్రణాళిక కాలంలో ఒక కోటి నలభైలక్షల మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యాన్ని పెట్టుకోవడం జరిగింది.

ఈ ప్రణాళిక కాలం ముగిసే నాటికి వ్యవసాయేతర రంగంలో 49 లక్షల మందికి వ్యవసాయ రంగంలో 1.6 మిలియన మందికి ఉపాధి కల్పించే అవకాశమున్నట్లు ప్రస్తుత వాతావరణం దృష్ట్యా తెలుస్తున్నదని వర్తమాన ప్రణాళిక కాలం ఈ రెండు రంగాలందు వరుసగా 105 లక్షల మందికి 85 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని పెట్టుకోవడం జరిగింది.

ఐసిఐ అధికారి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 17

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ హెచ్ అలాన్ కెమికల్స్ విభాగం విద్యాశాఖ ప్రధానాధికారి ఆచార్య హార్వర్డ్ లాంగ్ డేల్ ఈనెల 16వ తేదీ ఢిల్లీకి వచ్చారు అనుభవ శిక్షణ విభాగమును ఇంకా అభివృద్ధిచేసి, ఉత్పత్తి ఇంజనీరింగ్ విభాగమునకు కావలసిన పరికరముల విషయంలో ఢిల్లీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ఒక నెల రోజులు సలహాలు ఇస్తారు కొలంబో సాంకేతిక సహకార పథకం సౌకర్యంలో జరిగినది ఈ నియామకం.

ఢిల్లీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో తనకు గల్గిన హిత సంబంధం ఉన్నదని అక్కడికి వెళ్ళడానికి చాలా సంతోషంగా ఉన్నదని ఆచార్య లాంగ్ డేల్ చెప్పినారు లండన్ నుంచి బయలుదేరేముందు.

యిటీవలి వరకూ ఇంజనీరింగ్ పాంశిక కళాశాలగా ఉండిన ఢిల్లీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ 1960లో ప్రారంభమైన నాటినుంచీ 1962వరకూ, ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ తరఫున అనుభవశిక్షణ విభాగం డైరెక్టరుగా ఆచార్య లాంగ్ డేల్ పని చేసినారు. కళాశాలభవనముల నిర్మాణ, పరికరములను సంతరించే విషయంలో సలహాలు ఇచ్చినారు, అనేక శిక్షణ పథకములను అమలుజరపడానికికూడా వారు బాధ్యులు. అంతేకాదు, కళాశాల పట్టభద్రులకూ, తదితరులకూ, భారతదేశంలోనూ, బ్రిటన్‌లోనూ, పరిశ్రమలలో శిక్షణ సౌకర్యం ఏర్పాటు చేయించినారు ఆచార్య లాంగ్ డేల్.

బ్రిటిష్ ప్రభుత్వమూ, బ్రిటిష్ పరిశ్రమల సహకారంతో ఈ కళాశాలను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఇండియాలో ఉండగా కొంచాయి, కలకత్తా, మద్రాసులకు వెళ్ళి ఇంజనీరింగ్ సంఘములలోనూ, తదితర సంఘములలోనూ ఉపన్యాసములిస్తారు.

మంత్రుల పర్యటనలు

అక్టోబర్ సహకారశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అక్టోబరు 18 వ తేదీన హైదరాబాదు నుంచి విజయవాడకు బయలుదేరారు. 19 వ గుంటూరు వెళ్ళి విద్యుదుత్పాదక సహకార కేంద్ర నిర్వహణశాలకు ప్రారంభోత్సవం చేస్తారు. అరోజు సాయంత్రం బాపూజీ సేవాసంఘం జిల్లా సాంఘిక కార్యకర్తల మహాసభను పాల్గొని స్తారు. అక్టోబరు 20 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

* * *

ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ నీలం సంజీవరెడ్డి అక్టోబరు 80 వ తేదీన వారులో హైదరాబాదు నుంచి నిజామాబాదు వెళ్తారు. ఉదయం 11 గం లకు జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గం. లకు బాలలవార్డుకు శంకుస్థాపన చేస్తారు మహిళాసభ రాజకీయ మహాసభలో పాల్గొని అదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

* * *

స్పీకర్ పర్యటన

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అక్టోబరు 21 వ తేదీన హైదరాబాదు నుంచి కర్నూలుకు బయలుదేరుతారు. అక్కడి నుంచి కోయిలకుంట్ల పంచాయతీలకు వెళ్తారు. అక్టోబరు 22 వ తేదీన ఎఫ్.పి జి శిక్షణ పాఠశాల నిర్వర్తోత్సవాలకు అధ్యక్షత వహించి మర్నాడు ఇటీలకు వెళ్తారు. అక్టోబరు 25 న రాజధానికి తిరిగి వస్తారు.

ఉత్తరప్రదేశ్‌లో భూమి శిస్తుపైసర్‌ఛార్జి మాఫీ

ముఖ్యమంత్రి సుచేతా కృపలానీ ప్రకటన

లక్నో అక్టోబర్ 18 (పి టి ఐ)

ఉత్తర ప్రదేశ్‌లో భూమిశిస్తు పై రెండవ సంవత్సరం కూడా సర్‌ఛార్జిని విధించరని ముఖ్యమంత్రి శ్రీ మతి సుచేతా కృపలానీ నిన్న విధాన సభలో ప్రకటించారు.

అత్యవసర పరిస్థితిలో రక్షణ అవసరాల దృష్ట్యా అదనపు ఆదాయం కొరకు శ్రీ గుప్తా మంత్రివర్గం 1962-63 వ సంవత్సరంలో భూమిశిస్తుపై 25 శాతం సర్‌ఛార్జి విధించింది.

సర్‌ఛార్జిని, ఈ సందర్భంలో ప్రభుత్వం ప్రవేశపెట్టదలచిన బిలును ఉపసంహరించుకోవాలని పత్రికల సభ్యులందరు కోరడంతో ప్రత్యేక గందరగోళ పరిస్థితిలో సెప్టెంబర్ 26వ తేదీ అసెంబ్లీ సమావేశం వాయిదావేయడ విషయం పాఠకులకు విదితమే.

ఈ సర్‌ఛార్జి మూలగా పొలీవా అయిదుకోట్ల అదనపు ఆదాయ లభించగలదని అంచనా

అయితే, పరిణామాల పథకాలు రక్షణ అవసరాల దృష్ట్యా ప్రభుత్వంపై ఆర్థిక భారం ఇతోధికం కాగలదనే విషయాన్ని విస్మరించరాదని ముఖ్యమంత్రి అన్నారు

1967 జనరల్ ఎన్నికలు కాంగ్రెస్‌కు పరీక్ష

కేంద్రమంత్రి నిత్యానంద కనుంగో అభిప్రాయం

కటక్, అక్టోబర్ 18 (పిటిఐ)

భువనేశ్వర్‌లో వచ్చే సంవత్సరం జరుగనున్న కాంగ్రెస్ మహాధివేశనకు కామరాజ్ పథకాన్ని వ్యాప్తి ప్రాముఖ్యం కలదని కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో అన్నారు.

కాంగ్రెస్ విధానాలకు ప్రజా బాహుళ్యం ఆమోదం కలదనీ, అయితే కొన్ని మార్పులవల్ల ఇతర దృక్పథాలు కలవారి సంఖ్య పెరుగుతున్నదనీ ఈ పరిణామాలే జనరల్ ఎన్నికలలో ప్రతిపక్షాలు, యదార్థ పరిస్థితులను తమకు అనుకూలమైన విధంగా వక్రభాష్యం చెప్పి ప్రచారం చేయవచు నని ఆయన అన్నారు.

కాంగ్రెస్ విధానాలకు ప్రజా బాహుళ్యం ఆమోదం కలదనీ, అయితే కొన్ని మార్పులవల్ల ఇతర దృక్పథాలు కలవారి సంఖ్య పెరుగుతున్నదనీ ఈ పరిణామాలే జనరల్ ఎన్నికలలో ప్రతిపక్షాలు, యదార్థ పరిస్థితులను తమకు అనుకూలమైన విధంగా వక్రభాష్యం చెప్పి ప్రచారం చేయవచు నని ఆయన అన్నారు.

అప్పారావు ఇందువల్ల కాంగ్రెస్ విధానాలను ప్రజలకు వివరించడానికి తీవ్రకృషి జరపవలసిన అగత్యం కలదని కేంద్ర మంత్రి చెప్పారు

1967 లో జరిగే జనరల్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి పరీక్ష కాగలదని శ్రీ కనుంగో అన్నారు

ధరల పెరుగుదల ఆర్థిక రంగంలో మాంద్యత ఒక కారణమని ఆయన అన్నారు.

అపరాధ పరిశోధన పద్ధతులపై మద్రాస్‌లో చర్చా గోష్ఠి

మద్రాస్, అక్టోబర్ 18 (యు ఎన్ ఐ)

పరిణామాలు అసుల రక్షణ కాక సమాజంలో శాంతి భద్రతలు కొనసాగేటు చూడగలిగే విధంగా పోలీసుల సామర్థ్యం పెరగడం అవసరమని మద్రాస్ గవర్నర్ శ్రీ విష్ణురామ్ మేధి నిన్న ఇక్కడ అన్నారు.

అఖిల భారత పోలీస్ కాంగ్రెసును ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు

కర పరిశోధనలో పోలీసులు అధునాతన మెలకువలను నేర్చుకోవాలనిఆయన విజ్ఞప్తి చేసారు.

ఇటువంటి సమావేశం జరగడం ఇది బాల్యదశారి ఈ సమావేశానికి వందమంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

ఈ సమావేశం విజయవంతంకావాలని ఆకాంక్షిస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, ప్రధాని జవహర్, కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ఆర్థికమంత్రి ప్రభృతులు సందేశాలు పంపారు.

అస్సాం, కేరళ మొదలైన రాష్ట్ర గవర్నరులు కూడా సందేశాలుపంపారు

ఈ సమావేశానికి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత వహించారు

"మరాపాయ్యకులు" పేరాలుకేస్తూన్న వివరాన్ని ప్రస్తావిస్తూ నూతనపరిశోధన పద్ధతులద్వారా దానిని అరికట్టాలని శ్రీ భక్తవత్సలం సూచించారు.

మద్రాస్ హోం మంత్రి శ్రీ పి కక్కన్, పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ యస్. బాలకృష్ణన్ ప్రభృతులు కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు

సాలార్ జంగ్ వస్తుప్రదర్శనశాల వారోత్సవం

హైదరాబాదు, అక్టోబర్ 18

సాలార్ జంగ్ వస్తుప్రదర్శనశాలబారు ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ దినమైన నవంబరు మొదట తేదీ నుంచి మ్యూజియం వారోత్సవం జరుపుతున్నారు. ఈ సంవత్సరం కూడా నవంబర్ మొదటి తేదీ నుంచి 7వ తేదీ వరకు వస్తు ప్రదర్శనశాల వారోత్సవం జరుగుతుంది. నవంబర్ మొదటి తేదీ శుక్రవారంనాడు స్త్రీలకు మాత్రమే ప్రవేశం వుంటుంది.

ఈ వారం రోజుల పాటు "షేడ్ గది" తోసహా పూర్తి మ్యూజియం చూడ వచ్చిన మామూలు రేటులో వగం మొత్తాన్ని మాత్రమే చెల్లించుకుంటారు. అంటే పసోజులకు 75 న.పైసలు మాత్రం చెల్లించి మొత్తం మ్యూజియం చూడవచ్చు విద్యార్థులు, 12 సంవత్సరాల లోపు వయస్సుగల పిల్లలు, వ్యవస్థితమైన రైతు బృందాలు, యూనిఫారం ధరించిన సైనికులు 37 న.పైసలు మాత్రమే చెల్లించి మ్యూజియం చూడవచ్చు.

ఈ నెల 20 న సాయుధ బలాలకు ప్రధాన మంత్రి సందేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

జాతీయ సమైక్యతా దినోత్సవ సందర్భంలో ప్రధాన మంత్రి ఈ నెల 20వ తేదీన సాయంత్రం 6-45 గంటలకు సాయుధ బలాలనుద్దేశించి ఆకాశవాణి ద్వారా ఒక సందేశాన్ని ప్రసారం చేస్తారు. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం కాలూకు సాయుధ బలాల కార్యక్రమం కింద ఢిల్లీ, "బి" నుంచి 280.4, 89 15 68.08, మీటర్ల మీద ఈ ప్రసారాన్ని వినవచ్చును.

కొత్తగూడెం, అక్టోబర్ 18

ముడుమర్రి కల్యాణఖని రిక్రియేషన్ క్లబ్‌లో, పుట్ బాలీ, వాలీబాలీ, కబడ్డీలలో ఆటగాళ్ళకు శిక్షణ యివ్వటానికి, ప్రదర్శన శిక్షణకు, కల్యాణఖని మాస్టర్. శ్రీ యస్. చక్రవర్తి పాల్గొనగా ఉత్సవం చేశారు.

వచ్చే నెలలో సైనికుల వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

సేనలకు చెందిన వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు న్యూఢిల్లీలో నవంబర్ 4 నుంచి 10వ తేదీ వరకు జరుగుతాయి భారత వౌఖాదళ కిడిల్ కంటోన్మెంట్ బోర్డు వీటిని యేర్పాటు చేస్తున్నది.

సంయుక్త వైమానిక విన్యాసాలు

బ్రిటిష్ వైమానిక దళం రాకపోకలు కలకత్తారాక

కలకత్తా, అక్టోబర్ 17 (పి టి ఐ)

సంయుక్త వైమానిక శిక్షణ విన్యాసాలలో భారత వైమానిక దళంతో పాటు పాల్గొనేనిమిత్తం బ్రిటిష్ వైమానిక దళానికి చెందిన కొందరు అధికారులు నిన్నటి రోజు ఇక్కడకు వచ్చారు ఈ రాకపోకలు ఇక్కడకు సమీపంలోని భారత వైమానిక దళ కేంద్రానికి చేరినవి.

ఈ విన్యాసాలకు భూమిపై ఏర్పాట్లు చేసే నిమిత్తం సుమారు 250 మంది ఇక్కడకు వచ్చారు

వచ్చే కేలతో ఈ విన్యాసాలు జరిగే కాలంలో కలకత్తా సమీపాన గల భారత వైమానిక దళ కేంద్రం వద్ద వీరు ఉంటారు

"శత్రు" విమానాలుగా వ్యవహరించేందుకు ఈ బ్రిటిష్ యుద్ధవిమానాలు అనేకమార్లు వస్తుంది. అమెరికా వంటి సుమారు 100 జట్ విమానాలు "అటాక్ అయింది" విమానాలుగా వ్యవహరిస్తాయి

ఈ నెల ఉత్తరార్థంలో బ్రిటిష్ సుండి యుద్ధ విమానాలు వస్తాయి.

రోదసిలో అణ్వస్త్ర పరీక్షల జాడలుతీసే ఉపగ్రహవ్యయం

భూమికక్ష్యలోకి అమెరికా ప్రయోగం

కేప్ కెనావెరాల్, అక్టోబర్ 17 (రాయిటర్)

రోదసిలో రహస్యంగా అణ్వస్త్రపరీక్షలేమైనా జరిగేపక్షంలో వాటి జాడలు తీసే నిమిత్తం అమెరికా నిన్న రాత్రి ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు కేవు అంతరిక్షంలో భూ ప్రదక్షిణలు చేస్తాయి అందులోనూ ఉన్న కక్ష్యలో భూమిచుట్టు ప్రదక్షిణలు చేసున్న ఈ రెండు ఉపగ్రహాలనుండి రేడియో సంకేతాలు అందుతున్నాయి.

18 కోట్ల మైళ్ళ దూరంలో జరిగిన అణ్వస్త్రపరీక్షలను సైతం ఈ ఉపగ్రహాలలో అమర్చిన పత్యేక పరికరాలు కనిపెట్టగలవు ఒక్కొక్క ఉపగ్రహంలో 10 ఎక్స్‌రే యంత్రాలు ఆరు గామా-రే యంత్రాలు, ఒక న్యూట్రాన్ డిటెక్టర్‌ను అమర్చారు.

ఈ ఎలక్ట్రానిక్ పరికరాలు పని చేయడానికి అవసరమైన శక్తిని పరివర్తనా రేపేదుకై సూర్యరశ్మి నుండి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల బేటరీలను అమర్చారు.

మంచిగంధపుచెక్కల అక్రమరవాణా పట్టివేత

హైదరాబాద్, అక్టోబర్ 18

అటవీశాఖకు చెందిన సంచారకళ్యాణం ఒకటి గుంటూరుకు 10 మైళ్ళదూరంలో ఎనమదల గ్రామ వద్ద మాటు వేసి, సుమారు ఒకటన్నర టన్నుల మంచిగంధంచెక్కల్ని చవరైట్ కారులో గుంటూరుకు దొంగతనంగా తరలించివేస్తుండగా పట్టుకున్నారు.

గుంటూరులో కొంతమందిని అనుమానించి మూడు ఇళ్ళమీదా దాడిచేయగా రు. 40 000 విలువ చేసే 8 టన్నుల మంచిగంధపు చెక్కలు దొరికాయి.

గత ఆరు నెలలుగా అటవీశాఖ చేస్తున్న తీవ్రకృషి పలితంగా మద్రాసు, మైసూరు, మరికొన్ని ఇతరరాష్ట్రాల అడవులనుండి దొంగతనంగా మంచిగంధపు చెక్కల్ని ఆంధ్రప్రదేశ్ మీదుగా తరలించే అంతర్ రాష్ట్ర అక్రమరవాణా దారులను కనిపెట్టడం జరిగింది.

ఇంతవరకూ యీశాఖ రూ. 60,000 లు విలువచేసే 8 టన్నుల మంచిగంధపు చెక్కలను వివిధ ప్రాంతాలలో పట్టుకుంది.

జమ్మూ కాశ్మీర్ ప్రతిపత్తిలోమార్పులపట్ల పాకిస్తాన్ ఆక్షేపణ

కరాచి, అక్టోబర్, 17 (పి.టి.ఐ.)

జమ్మూ, కాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తిని "సమూలంగా మార్పు" చేయటానికి భారతదేశం ఉద్యమించిందని పాకిస్తాను భారతదేశానికి అభిక్షేపణను తెలిపింది.

యుద్ధవిరమణ, స్వేచ్ఛాయుత ఎన్నికలద్వారా కాశ్మీర్ భవితవ్య నిర్ణయమును పురస్కరించుకొని "బయ్యాన్ సమితి చేసిన తీర్మానానికి విరుద్ధంగా" భారతదేశం ఉద్యమించిందని పేర్కొన్నదిన్నటిదినం కరాచీలోని భారతదేశపు అభిక్షేపణపత్రమును అందజేసినట్టు ఇస్లామాబాద్ రేడియో పాకిస్తాన్ వెల్లడించింది.

దెహోవి విమర్శ దౌత్య మర్యాదలకే విరుద్ధం

విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (పి. టి. ఐ.)

"నిగమం కోల్పోయి" ఇండియామీద విమర్శించడంద్వారా పైరోలోని పాకిస్తాన్ మాజీ రాయబారి శ్రీ. ఎస్.కె. "దెహ్లవి దౌత్య మర్యాదలు" అనే పూర్తిగా ఉల్లంఘించారని భారత విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ఇక్కడ అన్నారు.

గత మంగళవారంనాడు పత్రికా విలేకరుల గోష్ఠిలో శ్రీ దెహ్లవి చేసిన వ్యాఖ్యలపట్ల భారత ప్రభుత్వ అభిప్రాయాలను పైరోలోని భారత రాయబారి శ్రీ అజీమ్‌హుస్సేన్ ఈవరకే ఐక్యరాజ్యసమితి రిపబ్లిక్ విదేశాంగశాఖకు తెలియజేశారు.

ముఖ్యమంత్రి తివద్దకు మంచిర్యాలనుండి రాయబారం

ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ఎ.ఎన్.ఎస్)

మంచిర్యాల మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీ జి. వరదసింహారెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి. ఆంధ్రశాఖ అధ్యక్షులు, కార్పొరేషన్ సభ్యులు శ్రీ డి. సంజీవరెడ్డి పి. సరవరెడ్డి మొదలగు వారితో కూడిన ప్రతినిధివర్గం, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కలుసుకొని మంచిర్యాలలో కాగితానికి పిట్టులేక పొయిలు పడుతున్న కార్మికుల సమస్యను వివరించారు.

ముఖ్యమంత్రి వారు చెప్పినదంతా విని దానిని గురించి ఆలోచిస్తానని వాగ్దానం చేశారు.

సోషలిస్టుపార్టీనుండి శిబ్బన్‌లాల్ సక్సేనా రాజీనామా

న్యూఢిల్లీ, అక్టోబర్ 17 (పి టి ఐ)

సోషలిస్టు సమైక్యతను డాక్టర్ రామ్ మనోహర్ లోహియా, శ్రీ రాజ్ నారాయణ్ పార్టీలో వ్యతిరేకిస్తున్న కారణంగా సోషలిస్టుపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు శ్రీ శిబ్బన్ లాల్ సక్సేనా నేడిక్కడ పత్రకారులకు తెలిపారు సోషలిస్టు సమైక్యతకు పరమళత్వం పుట్టు అని శ్రీ సక్సేనా పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో అన్నారు.

ఆంగ్లభాషలో స్వచ్ఛమైన ఉచ్చారణ నేర్పే ఏర్పాటు

మద్రాసు, అక్టోబర్ 17

పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ ఆంగ్లభాష అభ్యసించేవారికి అదినేర్పే ఉపాధ్యాయులకు ఆంగ్లపదాల స్వచ్ఛమైన ఉచ్చారణ నేర్పే "భాషాశిల్పశాల" కడు ఉపయోగకరమైనదని అమెరికా నుంచి పుల్ బయిట్ కార్యక్రమంక్రింద వచ్చి మద్రాసులోని పెయింట్ క్రిస్టాఫర్ ప్రెయినింగు కళాశాలలో పని చేస్తున్న ఆంగ్లసాహిత్యవేత్త డాక్టర్ (శ్రీమతి) ఎవరెడ్ ఎస్. రూతర్‌ఫర్డ్ చెప్పింది

కొలంబియా (అమెరికా) లోని టెన్ డిక్స్ కళాశాల విద్యాశోధన శిక్షణశాఖ ఎడ్యుకేషనల్ డివిజన్ అధ్యక్షురాలు తగు డాక్టర్ రూతర్‌ఫర్డ్ రెండు నెలల క్రితం మద్రాసువచ్చింది ఈవిద్యా సంవత్సరం అంతా ఇక్కడ ఉంది ఈ కళాశాలలో ఉపాధ్యాయుల శిక్షణపొందే అభ్యర్థుల కృషిని పర్యవేక్షిస్తుంది.

"భాషాశిల్పశాల" అంటే పమిటోవివరిస్తూ డాక్టర్ రూతర్‌ఫర్డ్ విద్యార్థులకు స్వచ్ఛమైనఆంగ్లభాషోచ్చారణనేర్పటానికివర్చే ఆంగ్లభాషరికార్డులు ఇందులో ముఖ్యమైన పాఠ్యాంశాలని చెప్పింది ఆంగ్లభాష అభ్యసించే విద్యార్థులు, నేర్పే ఉపాధ్యాయులుకూడా వీటిని వినిపదాల స్వచ్ఛమైన ఉచ్చారణ నేర్చుకోగలరన్నది ఇందుకోసం "భాషాగదులు" వంటివి అవసరమని ఎవరికివారు ఒంటరిగా కూర్చొని పశాంత శ్రవణ పాధనాలు (ఇయర్ ఫోన్స్) పెట్టుకొని ఈరికార్డులు వినటానికి ఈ "గదులు" పనికివస్తవి అన్నది. ఆవిధంగా తమ ఉచ్చారణ సరిగా ఉన్నదీ లేనిదీ తెలుసుకోగలుగుతారు.

పెద్ద పెద్ద తరగతులకు ప్రస్తుతం భాషా ఉచ్చారణ నేర్పటానికి ప్రత్యేకంగా కొంత సమయం వెచ్చిస్తున్నదనీ, ఈ ఏర్పాటువల్ల ఆ సమయం కలిసివస్తుందనీ, అదేగాక ప్రతి విద్యార్థికీ ఇది సక్రమంగా వినివిస్తుంది. అతడు అర్థం చేసుకోగలుగుతాడు అని అన్నదామె

"మద్రాసులో అమలుపరిస్తున్న ఆంగ్లభాషా బోధన పద్ధతులు ఇదివరకే బాగున్నవి", అనీ, ఇక్కడి ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆంగ్లభాషా పరిజ్ఞాన మేమో, వారి ఉచ్చారణ తీరు లేమో చాలా ఉన్నత ప్రమాణంలో ఉంటున్నవనీ డాక్టర్ రూతర్‌ఫర్డ్ చెప్పింది. ఉచ్చారణ, స్వరశేలాలు అవగాహనలను అభివృద్ధి పరచడమే ఇక్కడ తన ముఖ్య కర్తవ్యమన్నది. ఇందుకు "భాషా శాస్త్రశిలిపద్ధతి" బాగాతోడ్పడగలదని ఆశిస్తున్నదామె

ఈమె కెనెడ్ట్ కళాశాలలో 18 సంవత్సరాలనుంచి పని చేస్తున్నది పోర్ట్‌ర్డు విశ్వవిద్యాలయం నుంచి విద్యాశోధన శాస్త్రంలో డాక్టరేట్ పట్టం పొందింది.

18 భారతీయ సరుకులకు టారిఫ్ సౌకర్యాలు

ఉమ్మడి మార్కెట్ నిర్ణయంపై అధికార ప్రకటన

బ్రసెల్స్ అక్టోబర్ 17 (ఎ యఫ్. పి)

భారత దేశం నుంచి దిగుమతి చేసుకునే 18 వస్తువుల మీద "టారిఫ్"ను శాశ్వతాధికంగా తొలగిస్తూ ఉమ్మడి మార్కెట్ తీసుకున్న నిర్ణయాన్ని, యూరప్ ఉమ్మడి మార్కెట్‌కు, భారత ప్రతినిధివర్గం వాయకులు శ్రీ కె. బి లాల్‌కు లాంఛన ప్రాయంగా నిన్న తెలిపజేశారు.

ఉమ్మడి మార్కెట్‌కు ఎగుమతిచేసే అన్ని దేశాలు, యీ నిర్ణయంవల్ల లాభపొందుతాయి.

భారత దేశానికి, యీ సౌకర్యం కల్పించటానికి, ఉమ్మడి మార్కెట్ మంత్రి మండలి మొన్న అంగీకరించింది. ఈ తొలగింపు, వచ్చే జనవరి నుంచి రెండు సంవత్సరాలపాటు అమలులో వుంటుంది

మంచినీటి సరఫరా పథకాలకై మునిసిపాలిటీలకు సహాయం

రాష్ట్రమంత్రి శ్రీ ఆలపాటి వివరణ

కర్నూలు అక్టోబర్ 17 పిటిఐ)

రాష్ట్రంలోని పట్టణం సమృద్ధిగా మంచినీటి వసతికలిగి ఉండలేదని ఈ విషయంలో హైదరాబాదు నగరానికికూడా మినహాయింపు లేదని మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటాచార్యులు నిన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలంలోనే రాష్ట్రానికి చెందిన పట్టణాలలో కాలవరకు ఇతోధికంగా మంచినీటి వసతి కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్రమంత్రి శ్రీ ఆలపాటి వెంకటాచార్యులు విలేకరులతో తెలియచేసారు.

మంచినీటి సరఫరా పథకాలను అమలు పరచడానికి అవసరమైన సొమ్మును మునిసిపాలిటీలకు ఇవ్వడానికి జీవిత భీమా సంస్థనుండి రూ. 55 లక్షల మొత్తాన్ని ఋణాన్ని సంపాదించడం జరిగిందన్నారాయన. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో మునిసిపల్ పట్టణాలలో మురికి బాధల నివారణకు పథకాల అమలుకు గాను ఇచ్చిన నిధులను పెద్ద మునిసిపాలిటీలు పూర్తిగా వినియోగించుకోలేక పోయాయన్నారు ఈ పథకాల అమలుక

వాణిజ్య భూమి

హైదరాబాదు ఆస్ బెస్టాస్ సిమెంట్ వాటాలకు గిరాకీ

హైదరాబాద్ అక్టోబర్ 18 (పి టి ఐ)

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో ఆస్ బెస్టాస్ సిమెంట్ వాటాలలో 5-25 పెరుగుదల అభ్యర్థాన్ని కలిగించింది కొనుగోలుదారు హఠాత్తుగా ఆస్ బెస్టాస్ సిమెంట్ వాటాల కోరడమే ధరలో ఈ పెరుగుదలకు కారణం.

ముగింపు ధరలు

ఆజమ్‌జాహి 87-25, డి సి ఎం 78—00, ఎమ్ ఎస్. కె. 1—75 పిరీ సిల్క్ 9-00 ఉస్మాన్ షాహి 49-00, ఆల్విన్ మెటల్స్ 11-00 కమర్షియల్ 81-50 కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్స్ 21.25, కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్ 10-00, జయోకెమికల్ 4-12 నిజామ్‌సుగర్ 59-10 సింగరేణి 10-40 వజీర్ సుల్తాన్ 33-25 రోలర్ ఫ్లోర్ 3-31, హైదరాబాదు పాటర్స్ 11-20, సిర్పూర్ పేపరు 12-87, తుంగభద్ర ఇండస్ట్రీస్ 1-31 హైదరాబాదు ఆస్ బెస్టాస్ సిమెంట్ 24-00.

ప్రిఫరెన్స్:- ఎన్. ఎస్. రైల్వే 5 శాతం-220-00, ఎన్. ఎస్. రైల్వే 6 శాతం—224—00, నిజామ్‌సుగర్ 5 శాతం-24-00, నిజామ్‌సుగర్ 4 శాతం 19—00, సిర్పూర్ పేపర్ 6 శాతం—80-55 సిరిసిల్క్ 6 శాతం-92-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 95—55.

సెక్యూరిటీలు :— యస్. జి. పి. నోట్లు— 2 1/2 శాతం — 84—00

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

వాయిదా పట్టీలో ముగింపు ధరలు:—

దక్కన్ సుగర్స్ 11-45. బ్రూ మౌంటెన్ 2-66. కొచ్చిన్ మలబార్స్ 6-15. కళ్యాణిడిస్టిలరీ కాఫీ 19-47 బొక్కర్ లాన్డ్రీస్ 4-55, పెరియకరమలై 3-53, లక్ష్మి 135-75, మదురై 33-15 భారత్ ఇండియా విసికోజ్ 134-50, తిరువాన్కూరు రేయాన్స్ 26-50, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-90, అశోక్ లీలాండ్స్ 7-46, దాల్మియా సిమెంట్స్ 12-70, ఇండియా సిమెంట్స్ 5-77, మెట్టూర్ కెమికల్ 19-00.

నగదు జాబితా

సెక్యూరిటీలు:- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రుణాలు 4 1/2శాతం-1955 సంవత్సరం- 100-00 4 1/2 శాతం-1985 సంవత్సరం - 100-00 4 1/2 శాతం- 1986 సంవత్సరం- 100-00, గవర్నమెంట్ ఆఫ్ మద్రాసు రుణాలు 4 1/4 శాతం- 1970 సంవత్సరం 98-40, 4 1/4 శాతం- 1972 సంవత్సరం - 98-55, 4 1/2 శాతం- 1974 సంవత్సరం- 98-75

బ్యాంకులు:-ఇండియన్ బ్యాంకు 155-00 ఇండియన్ ఓవర్సీస్ 147-75 పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-00.

షుగర్స్:- ఆంధ్రా 17-86 శాతిరి 110-00, ఇండి 87-65, కె.సి.పి. 28-90, మైసూర్ 46-75.

రబ్బరు:- కైలాస్ 6-25, పలాంకరా 15-02, శాతిరి 18-60, పైకుదం 29-45.

టీ:- దేవబోలా 24-60, హైలేబురియా 12-15 హైల్యాండ్ 15-20. వాన్ మఖీ 23-50, పార్క్‌సైడ్ 26-75. పీర్ మేడి 20-90, యునైటెడ్ నీలగిరి 28-87.

టీ. కాఫీ:- చెంబాపేక్ 4-58, కొటగిరి 5-40, వాటర్‌పాల్ 2-42.

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 14-87, కాలెంద 11-80.

కెమికల్స్:- బెంగుళూరు పులిక్స్ 226-58 కింగ్ హామ్ 268-00, కోయంబత్తూరు కాటన్ 163-00, కోయంబత్తూరు పవుండర్ 268-50, ధనలక్ష్మి 209 00 మెట్టూరు 278-00. ప్రిమియర్ 281-00, రాజలక్ష్మి 92-00, వసంత 276-00, వెంకటేశ 150-00.

సిమెంట్స్:- ఒరిస్సా 14-00.

కెమికల్స్-ఫ్యాక్ట్స్ 6-00; తిరువాన్కూర్ కెమికల్స్ 16-90.

ట్రాన్స్‌పోర్ట్:- స్టాండర్ మోటార్స్ 11-15; ట్యూటికోరిన్ ఇన్వెస్ట్ మెంట్స్ 218-00

ఇతరములు-బిన్ని 291-40; కార్పొరేండమ్ 183-50, మద్రాస్ రబ్బరు 14-90; ప్యారీస్ ఇన్వెస్ట్‌మెంట్ 3-37; రాయలీస్ 129-00, టెక్స్‌టూల్స్ 166-00; యునైటెడ్ బ్రూయరీస్ 88-37; వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 194-60

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

"నవమి" కారణంగా నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజికి సెలవు.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త
ఫోన్: 41255

100కిలోల గ్రాముల తూకం
శుక్రవారం 18-10-68

సన్నబియ్యంకొత్త	64—00	76—00
దొడ్డు బియ్యం	52—00	54—00
గోధుమబియ్యం	—	—
అక్కులు	56—00	62—00
19 నెం బి	—	—
ఫిల్టి గోధుమలు	—	—
తెల్ల జొన్నలు	42—00	48—00
దట్టి జొన్నలు	30—00	37—00
పచ్చ	30—00	32—00
పసుపు	140—00	160—00
పెద్ద కందులు	65—00	70—00
ఎర్ర కందులు	55—00	66—00
పెసలు కొత్త	45—00	52—00
మినుములు	58—00	62—00
సెనగలు	50—00	51—50
ఉలవలు	27—00	30—00
తెల్లం	100—00	115—00
మిర్చి	200—00	260—00
చింతపండు	36—00	75—00
ఉల్లిగడ్డ	27—00	35—75
గోధుమలు	50—00	65—00
మక్కగోధుమలు	55—00	—
కుసుమలు	45—00	49—00
నువ్వులు	85—00	105—00
యిలాతి పలుకు	56—00	75—00
పెద యిలాతి	80—00	115—00
ఆముదాలు	57—00	59—00
వత్తిగింజలు	88—00	86—00
మూవె	17—00	
పెద్ద కందిపప్పు	92—00	98—00
చిన్నకందిపప్పు	80—00	88—00
మినప పప్పు	80—00	92—00
పెసర పప్పు	66—00	68—00
సెనగ పప్పు	55—00	61—00
పరిసెనగ పప్పు	76—00	77—00
బంతపప్పు	56—50	64—00
పనియాలు	65—00	75—00
ఇలాతి కాయ	44—00	66—00

బొంబాయి మార్కెట్

గురువారం 17-10-68

బులియన్ వెండి	287—00
రాగితుక్కు	585—00
సీసం	210—00
తగరం	250—00
పుదీన	95—00
హాదరపం	2150
కర్పూరం	19—25
లవంగాలు	800—00

నూనె గింజలు రెడి

వేరుసెనగ పెద్దది	43—75
నిజాం	44—25
కోరమాండల్ రెడి	45—25

నూనెగింజలు (వాయిదా

అవిసె పెద్దవి	36—75
చిన్నవి	35—25
ఆముదాలు (మహారాష్ట్ర)	31—25
పెద్దవి	30—75
వేరుసెనగ నూనె రెడి	18—30
అవిసెనూనె	15—10
ఆముదం (మొదటిరకం)	15—50
(రెండవరకం)	13—50
మిర్యాలు	160—78
కొబ్బరినూనె	29—00

వ్యభిచార నేరంపై మాజీ విద్యార్థినికి రెండేళ్ళ శిక్ష

సికింద్రాబాద్, అక్టోబర్ 17 (యు. యన్. ఐ)

సికింద్రాబాద్ జాయింట్ మజిస్ట్రేట్ వద్ద యీ నెల 15వ తేదీన విడుదలను దరఖాస్తు చేసిన పేరుమీద రేణుక (20 అని వైద్యశాస్త్రాలు మాజీ విద్యార్థిని. సికింద్రాబాద్ 5వ నంబరు మేజిస్ట్రేట్ శ్రీ రామకృష్ణారావు, వ్యభిచార నిరోధక చట్టం క్రింద 2 సంవత్సరాలు రెగ్యులర్ జైలులో ఉండవలసిందిగా నిన్న ఉత్తర్వు చేశారు.

అసిస్టెంట్ కమిషనర్ శ్రీ మారుల్లా ఖాన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజగోపాల్ ము, యీమెను అరెస్టు చేశారు.

భారత దేశంలో టోకు ధరల సూచీ సంఖ్య

న్యూఢిల్లీ అక్టోబర్ 18

అధికార టోకు ధరలకు అధికారపూర్వకమైన సూచిక 1958 మార్చిలో పూర్తయిన సంవత్సరానికి 100గా తీసుకుంటే 1968 సెప్టెంబర్ 21 తో అంతమైన వారంలో 136.5 పున్నట్లు భారత ప్రభుత్వపు ఆర్థిక సలహాదారు కార్యాలయం వారు ఒక పత్రికా ప్రకటన జారీ చేశారు. అంతకు ముందు వారానికి ఈ సూచిక సవరించిన సంఖ్యలు 136.7 వుంది. క్రిందటి నెల యీ వారంలో ఈ సూచిక రాదాపు ఇదే స్థాయిలో వుంది. అయితే ఒక సంవత్సరం ముందుకన్నా యిది సూచిక 4.9 ఎక్కువ.

ఎం. ఆర్. ఏ. ప్రతినిధి బృందం నగరానికి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 18

దేశపర్యటన జరుపుతున్న ఎం.ఆర్. ఏ. పత్రికా బృందానికి చెందిన ఆరుగురు సభ్యులు నేడు మధ్యాహ్నం విజయవాడ నుండి ఇక్కడికి చేరారు. శ్రీ రాజ్ మోహన్ గాంధీ ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు.

ఎం.ఆర్.ఏ సభ్యులు, గాంధీ జయంతి నాడు తమ దేశపర్యటనను కన్యాకుమారి అగ్రం నుండి ప్రారంభించారు. వచ్చేనెల 17వ తేదీవరకు న్యూఢిల్లీకి చేరాలన్న లక్ష్యంతో వారు తమ పర్యటన కొనసాగిస్తున్నారు.

నవంబర్ 24 నుండి డిసెంబరు 5వ తేదీవరకు ఢిల్లీలో జరిగే అఖిల సమాఖ్య ఎం ఆర్ ఏ సభ్యుల మహాసభలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన ప్రముఖులలో కొందరు మేధావులు కూడా ఉంటారు

శ్రీ రాజ్ మోహన్ గాంధీ పేదిక్కడి విలేకరులతో మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న విప్లవాత్మక ప్రజాస్వామ్యాన్ని గురించి ప్రజలకు వివరించడమే పర్యటన లక్ష్యమన్నారు దేశంలో ఎదురవుతున్న అవినీతి ఆర్థిక పేదరికము మొదలైన జాబితా నిరాకరించడానికి, సంఘంలోని సాంఘిక ఆర్థిక వ్యత్యాసాలు అనుతొలగించడానికి ఈ పర్యటన ఉద్దేశించబడిందని ఆయన చెప్పారు

స్వాతంత్ర్యం సాధించడానికి వాడునిర్వహించిన ఉద్యమం పద్ధతులలో ప్రభుత్వం ఒక ఉద్యమాన్ని ప్రారంభించవలసిన అవసరమున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన.

దేశంలో ఇప్పుడు సైతిక విలువలు స్థాయిని కోల్పోయినందున దేశాన్ని సైతికంగా అభివృద్ధి చేయడానికి ఒక ఉద్యమం ప్రారంభించవలసిన అవసరమున్నట్లు భావిస్తున్నామని శ్రీ గాంధీ తెలియచేశారు. భారత దేశాన్ని అపారంగా ప్రేమిస్తున్నామని. వాడు వేడు దేశం సాధించిన ఘన విజయాలకు గర్వపడుతున్నామని అయితే ఉన్నలోటుపాట్లను గమనించకుండా గ్రుడ్డిగా కర్తవ్య నిర్వహణ దేశభక్తి కిపోతకం కాదని తాము ముక్తకంఠాన్నామన్నారు. దేశంలో నేడు అవరంపున్న అవాంఛనీయ వాతావరణాన్ని తొలగించడానికి ఉద్యమాన్ని నిర్వహించడమే శరణ్యమన్నారు. దేశంలో ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడం ఈ అవాంఛనీయ వాతావరణము ఏర్పడడానికి కారణం కాదన్నారు.

భారత దేశం పేద ప్రజ్ఞాతులను ఇనుమడింపచేయడానికి దోహదంచేయు నైతిక విలువలను దేశంలో పున ప్రతిష్టితం చేయడానికై విశేషించిన ఉద్యమం నిర్వహించేందుకు పూర్తి కాలాన్ని వినియోగించగల మేధావులైన స్త్రీ పురుషులు వెయ్యి అవసరమైనన్నారని శ్రీ రాజ్ మోహన్ గాంధీ తెలియచేసారు

ఎం.ఆర్ ఏ. బృందం తమ పర్యటనలో పతిచోటా వారిని స్థానికులు మనస్ఫూర్తగత మివ్వటమేకాక అతిథి మర్యాదలు జరిపారన్నారు ఎం. ఆర్. ఏ. దేశ ప్రజల దృష్టి కాకర్షించిందని చెప్పారు. శ్రీ రాజ్ మోహన్ గాంధీ తమ పర్యటా నుభవాలను ప్రస్తావించారు.

ఎం. ఆర్. ఏ. ప్రతినిధుల గౌరవార్థం నగర మేయర్ శ్రీ బహర్సీలాల్ గుప్తా నేడు సాయంత్రం బాల్టి హాల్ లాన్సులో అల్పాహార విందు చేసారు. శ్రీ రాజ్ మోహన్ గాంధీ ఎం. ఆర్. ఏ. ప్రతినిధుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. నిందుసభలో నగరమేయర్ శ్రీ బహర్సీలాల్ గుప్తా శ్రీ రాజ్ మోహన్ గాంధీ ప్రభృతులకు స్వాగతం చెప్పారు.

సికిందరాబాద్ లోని బూర్గుల రామకృష్ణ హాలులో జరిగిన సభలో, హైదరాబాదులోని సాయంకళాశాల, బదుకాలేజీలందు జరిగిన విద్యార్థి సమావేశాలలోను శ్రీ రాజ్ మోహన్ గాంధి ప్రసంగించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికార్ల బృందం

వచ్చేనెలలో ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 18

1964-65 సంవత్సరంలో అమలు జరుపదలచిన, తృతీయ పంచవర్ష ప్రణాళికకు చెందిన వార్షిక పథకాల పరిమితిని నిర్ణయించే విషయంలో ప్రణాళికా సంఘంతో సంప్రదింపులు జరిపేందుకు చీఫ్ సెక్రటరీ శ్రీ యం. పి. పాయ్ నాయకత్వాన రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల బృంద మొకటి వచ్చే నెలలో న్యూఢిల్లీకి వెళ్లుతున్నది చతుర్థ పంచవర్ష ప్రణాళికలో చేర్చమన్న పథకాలను, వాటి పరిమితిని గురించి ఈ అధికార్ల బృందం ప్రణాళికా సంఘ సభ్యులతో చర్చిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తయారయ్యే చతుర్థ పంచవర్ష ప్రణాళికకు రూ 450 కోట్ల మేరకు గరిష్ఠ పరిమితిని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది.

నిజామాబాద్ జిల్లాలో సాంద్రవ్యవసాయ పథకానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

ఎల్లారెడ్డి అక్టోబర్ 18

రాష్ట్ర వ్యవసాయ ఆహార అడవులు పశుసంవర్ధక శాఖలమంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి ఈనెల 15న ఇక్కడ నిజామాబాదు జిల్లా సాంద్ర వ్యవసాయ పథకానికి ప్రారంభోత్సవంచేస్తూ ఈ పథకంలో కొత్తదనమేమీ లేకున్నారు. వ్యవసాయోత్పత్తులను అధికం చేయడానికి అవసరమైన స్వాభావిక పరిస్థితులను కల్పించడమే ఈ పథకం లక్ష్యమేనన్నదని ఆయన చెప్పారు వ్యవసాయోత్పత్తులను వారికంగా 20 శాతమునుండి 25 శాతము వరకు పెంచడానికి, పెట్టిలైజర్లు, విత్తనాలు పురుగుమందులు మొక్కల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలను, పాంకేతిక సహాయం మొదలైన వాటిని సాంద్రవ్యవసాయ పథకం ద్వారా అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందన్నారు,

అమెరికా జనాభాలో 13 శాతమంది వ్యవసాయ రంగంలో కృషి చేస్తున్నారని భారత దేశ జనాభాలో 70 శాతం మంది వ్యవసాయానికి చెందివున్నారని, అయితే ఈ దేశం అమెరికానుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొంటున్నదని రాష్ట్రమంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి తెలియచేసారు.

రాష్ట్రంలో పంటల భీమా పథకం ప్రారంభించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు, పశుసంపదను అభివృద్ధి చేయవలసిన అవశ్యకతను ప్రస్తావించి దేశంలో పాడి పరిశ్రమ నిర్వహణను విదేశాలలో నిర్వహిస్తున్న పాడి పరిశ్రమను పరిపోలిస్తే మన దేశంలో ఈపరిశ్రమ చాలా వెనుకబడి ఉన్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. పాలు ఇచ్చే పశువుల సంతతిని అభివృద్ధి చేయడమే పశు సంవర్ధకశాఖ పథాన లక్ష్యంగా పెట్టుకొని తన విధ్యుక్త విధులను నిర్వహించాలన్నారు వ్యవసాయ రంగాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే అన్ని సౌకర్యాలను ప్రభుత్వ కల్పిస్తున్నదని, వీటిని సద్వినియోగంచేసుకోవలసిందని రైతులదని ఆయన చెప్పారు.

ఎల్లారెడ్డిలో గిడ్డంగిని నిర్మించాలన్న కోరికను ప్రస్తావించి ఈ ప్రతిపాదనను పరిశీలించగలమని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డి పట్టణానికి మంచినీటివసతి కల్పించే బాధ్యత పటణ మున్సిపాలిటీదని, మంచినీటి సరఫరా పథకం అమలుకు మున్సిపాలిటీ తన ఆదాయాన్ని అధికం చేసుకోవలసి వుంటుందని వ్యవసాయ మంత్రి తెలిపారు.

పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ రామచంద్రారెడ్డి రాష్ట్రమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డికి స్వాగతం చెబుతూ ఎల్లారెడ్డిలో గిడ్డంగి నిర్మించవలసిన అవసరాన్ని, మంచినీటి సరఫరా పథకం అమలుపరచవలసిన అవశ్యకతను ప్రస్తావించారు స్థానిక పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ శివగౌడ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నుండి మాచిప్పమీదుగా నిజామాబాదుకు రోడ్డు నిర్మించవలసిన అవసరమెంతైనా ఉన్నదన్నారు. పాగులోకి తెచ్చిన బంజరుభూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన చెప్పారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి తమ నివేదికను అందచేస్తూ, జిల్లాలో సాంద్ర వ్యవసాయ పథకం అమలుపరచడానికి, నిజామాబాదు, నవీపేట్ లోధ, ఎడవల్లి, జామ్సవాడ ఆర్మూర్, మొర్తాడ్ భీమ్‌గల్, ఎల్లారెడ్డి, దోమకొండ బ్లాక్‌లను ఎంపికచేయడం జరిగిందన్నారు. ఈ పథకం అమలుకు పరిధాన్యం, వెరకు, జొన్న మొక్కజొన్న వేరుశనగ, మొదలైనవి వంద శాతం 40 శాతం మేర భూమిని కేటాయించినట్లు ఆయన తెలియచేసారు. నిజామాబాదు జిల్లాలో సాంద్రవ్యవసాయ పథకం క్రింద రైతులకు సరఫరా చేసిన వస్తువుల వివరాలను తెలియచేసారు. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కేశవరెడ్డి, మహమ్మద్ మొహసిన్ శాసనసభ్యులు శ్రీ రామగోపాలరెడ్డి సభలో ప్రసంగించారు శాసన సభ్యుడు శ్రీ వెంకటారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. బి.డి.ఓ వందన సమర్పణ చేసారు. సాంద్రవ్యవసాయ పథకం ప్రారంభోత్సవం సందర్భంలో ఎగ్జిబిషన్ కూడా యేర్పాటు చేసారు.

వచ్చేనెల 2, 3 తేదీలలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం

హైదరాబాదు, అక్టోబరు 18 (ఎ. ఎస్. ఎస్)

వచ్చేనెల 2, 3 తేదీలలో గుంటూరు జిల్లాలోని చీరాలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మికుల యూనియన్ సప్తమ సమావేశంలో, లోక్ సభ కమ్యూనిస్టువర్గ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రసంగిస్తారని తెలుస్తున్నది.

ఈ సమావేశానికి శ్రీ జి. భావనయ ఎమ్. ఎల్. ఎ. అధ్యక్షత వహిస్తారు.

ఇదే సందర్భంలో 3వ తేదీనాడు చీరాలలో ఒక బహిరంగసభలో శ్రీ పి సుందరయ్య, శ్రీ టి. నాగిరెడ్డి ప్రసంగిస్తారు.

మునిసిపల్ వ్యవహారాల మంత్రి సమ్మతి

(1వ పేజీ తరువాయి)

చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వును పరిశీలించటానికి ప్రత్యేక సమావేశ మేర్పాటు చేయకోరుతూ కార్పొరేషన్‌లోని 17 మంది ప్రతిపక్ష సభ్యులు ఒక రిక్విజిషన్ నోటీసు ఇచ్చారు ఈ నోటీసు ఇచ్చిన 17 మంది కార్పొరేటర్లలో యు. సి సి సి పి సోషలిస్టు వర్గాలకు చెందినవారు కొద్దిమంది ఇండిపెండెంట్లు కలరు.

ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాన్ని పరిశీలించడానికి నిర్దేశించిన ఒక ముసాయిదా తీర్మానాన్ని ఈ ప్రత్యేక సమావేశం పరిశీలనకు పంపారు ఈ ఆదేశం పట్ల ఆక్షేపణ తెలుపుతూ ఉపసంహరించుకోవాలని తీర్మానం ప్రభుత్వాన్ని కోరింది

బెంగాల్ లో బియ్యం నిల్వలకు 50 మణుగుల గరిష్ఠ పరిమితి

కలకత్తా, అక్టోబర్ 18 పి టి ఐ)

వ్యక్తిగతంగా 50 మణుగులకు మించి బియ్యం లేక వరి నిల్వలు ఉంచుకోరాదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీచేసింది

పూర్వం వ్యక్తిగత నిల్వలకు గరిష్ఠ పరిమితి 300 మణుగులు కాగా దాని నిన్నటి 50 మణుగులకు తగ్గించారు.

గరిష్ఠ పరిమితికి మించి బియ్యం లేక ధాన్యం నిల్వలుంచుకోవడానికి పర్మిట్ పొందవలసి ఉంటుంది

కలకత్తాలో ప్రశాంత

చౌకధర దుకాణాలద్వారా బియ్యం మణుగు 32 నుండి 35 రూపాయల ధరకు విరివిగా అమ్మకం అవుతున్నది కలకత్తాలో నిత్రామిక జాబితాలోను. రాష్ట్రంలోని ఇతర ప్రదేశాలలోను నేడు పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నట్టు వార్తలు వచ్చాయి.

అణుశక్తిజలాంతరాముల నిర్మాణానికి ఫ్రాన్స్ సన్నాహాలు

పారిస్, అక్టోబర్ 18 (రాయిటర్)

న్యూక్లియర్ యుద్ధరంగంలో ప్రధానమైన ఐదు అణుచోదిత జలాంతర్గాములను నిర్మించాలని ఫ్రాన్స్ సంకల్పిస్తూంది వీటిలో మొదటి సబ్మెరైను 1968వ సంవత్సరంలో ఉపయోగంలో పెట్టబడుతుంది.

పేర్కొంచి నౌకాదళాధికారి అడ్మిరల్ జాక్వెస్ కొస్టీర్ యిక్కడ నిన్నటి దినం నౌకా విలేకరులకు పై విషయం వెల్లడించారు.

భావికాలంలో అణుయుద్ధం భూమిపైన గాక, సముద్రంలో మాత్రమే జరుగుతుందని, ఇందుమూలంగా ప్రజా నీకానికి నష్టం కంగదని, నౌకాదళాధికారి చెప్పారు.

బొకారోకు సహాయం చేయడం అవసరం

గాల్ బ్రెయిత్ విజ్ఞప్తి

వాషింగ్‌టన్, అక్టోబర్ 18 (రాయిటర్)

ఇండియాకు అమెరికా సహాయంలో, బొకారో ఉక్కు కర్మాగారం స్థాపనకు చేసే సహాయానికి ఉన్నంతటి ఆకర్షణ మరొక విషయానికి లేదని ఇండియాలో అమెరికా మాజీ రాయబారి శ్రీ గాల్ బ్రైత్ ప్రతినిధుల సభ కేటాయింపుల ఉపసంఘం ఎదుట గత ఆగస్టులో సాక్ష్యం ఇస్తూ అన్నారని నిన్న వెల్లడైంది

98 కోట్ల డాలర్లు వ్యయం కాగల బొకారో కర్మాగారం నిర్మాణానికి అమెరికా సహాయం చేయనివముంటే, ఇతరులు ఎవరైనా అందుకు అంగీకరించవచ్చునని శ్రీ గాల్ బ్రైత్ హెచ్చరిక చేసారు.

బొకారో ఉక్కు కర్మాగారం జాతీయ సమగ్ర అభివృద్ధి పథకానికి ప్రధాన పాత్ర వహించేదని, అందువల్ల దానికి సహాయంచేసినట్టయితే ఇండియాకు అమెరికా ఇంతవరకు చేసిన సహాయం ఏదీ కలిగించనంతటి ఆకర్షణ కలిగించగలదని ఆయన అన్నారు.

రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఇండియాకు అమెరికా సహాయ కార్యక్రమం అమెరికా విదేశాంగవిధానం సాధించిన విజయాలలో ఒకటిగా తాను భావిస్తున్నట్టు శ్రీ గాల్ బ్రైత్ పేర్కొన్నారు

భారతదేశం చైనా త్రోక్కినమాదం అనుసరిస్తున్నదా లేదా పశ్చిమరాజ్యాల వలె స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య లక్ష్యం వైపు పయనిస్తున్నదా అని అనుకోవడానికి వీలు, వీలేనప్పటికీ అవకాశం ఉండేదని. కాని ఇప్పుడు అట్టి అవకాశం ఉన్నదని కూడా ఎవ్వరూ భావించడం లేదని శ్రీ గాల్ బ్రైత్ చెప్పారు.

అత్యంత ప్రయోజనకరమైన పద్ధతిలో ఇండియాకు సహాయపడగలిగిన అవకాశం అమెరికాకు ఉన్నదని శ్రీ గాల్ బ్రైత్ పేర్కొన్నారు.

మైసూరులో ఎగువ కృష్ణ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వ అనుమతి

ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రకటన

మైసూరు, అక్టోబర్ 18

మైసూరులో ఎగువ కృష్ణ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం వద్దనుండి అనుమతి లభించినందువల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో ప్రారంభం అగుతుందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్ నిజలింగప్ప యిక్కడ చెప్పారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి ప్రధానిని ఆహ్వానించేటట్టు వారు అభ్యర్థించవచ్చునని కూడా ఆయన అన్నారు.

ఒక దేశం కేవలం వ్యవసాయం వల్ల అభివృద్ధి చెందజాలదనీ భారీ పరిశ్రమలు నెలకొల్పడం వల్ల దేశాభివృద్ధి సాధ్యపడుతుందనీ, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్ నిజలింగప్ప మైసూరులో దసరా ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఆయన ఉపన్యాసం కొనసాగిస్తూ యింకా యిలా అన్నారు

డెబ్బైయేడు సంవత్సరాల నుండి ప్రతి ఏటా యిక్కడ జరుగుతున్న ఈ ప్రదర్శనం, దేశాభివృద్ధికి దర్పణం వంటిది. ఈ ఉత్సవం ప్రపంచ దేశాల ప్రజలను ఆకర్షిస్తూంది

దేశంలోని వ్యవసాయం అభివృద్ధి చెందవలసిన అగత్యం మిక్కిలి ప్రధానమైంది. అందువల్లనే తమ రాష్ట్రంలోని చిన్న, పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం పట్ల అధిక శ్రద్ధ కలిగియున్నదని మైసూరు ముఖ్యమంత్రి చెప్పారు.

మైసూరు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పటానికి పలువురు పారిశ్రామికులు ప్రభుత్వ అనుమతి కోరుతూ దరఖాస్తులు పంపుకొన్నారని ఆయన అన్నారు. వచ్చే సంవత్సరానికి మైసూరు రాష్ట్రంలో మరావతి వద్ద ఒక లేక రెండు జల రేటర్లు నెలకొల్పటం వల్ల విద్యుద్ఘక్తి కొరత కొంత వరకు తగ్గుతుందని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

వాల్కాట్ ఉదంతంపై అమెరికా ప్రభుత్వానికి ఇండియా లేఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (పి టి ఐ)

గత నెల అమెరికా దేశస్థుడు డేనియల్ వాల్కాట్ తన స్వంత విమానంలో ఇండియానుండి తప్పించుకొని వెళ్ళిపోయి అంతర్జాతీయ విమానయాన నిబంధనలను ఉల్లంఘించడానికి భారత ప్రభుత్వం అమెరికన్ ప్రభుత్వానికి తెలియచేసింది.

అవసరమైన చర్య తీసుకోవడానికి వీలుగా ఈ సంఘటన అమెరికా ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకు రాబడింది.

తన విమానాలను తీసుకుని పోరాదనే వ్యాయస్థానం శాసనాన్ని లెక్కచేయక విమానాశ్రయం అధికారుల అనుమతి లేకుండా, గతనెల 27వ తేదీనాడు ఢిల్లీలోని సఫర్‌జంగ్ విమానాశ్రయం నుండి తన స్వంత విమానంలో ట్రాన్స్ అట్లాంటిక్ ఎయిర్ వేస్ ఆఫ్ అమెరికా, ప్రెసిడెంటు డేనియల్ వాల్కాట్ తప్పించుకుని వెళ్ళిపోయాడు.

తృతీయ ప్రణాళికలో పరిశ్రమల ఉత్పత్తి లక్ష్యాలకంటే తగ్గే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (పి టి ఐ)

ముడి పదార్థాల దిగుమతిలో మారక ద్రవ్యం ఇబ్బంది, కొన్ని ప్రాంతాలలో విద్యుద్ఘక్తి కొరత, వరిపిడినంతగా లోగు సరఫరా కాకపోవడం తృతీయ ప్రణాళికలో కొన్ని పరిశ్రమలలో నిర్ణీత లక్ష్యాల సాధనలో వైఫల్యానికి కారణాలుగా తెలుస్తున్నది

మొత్తంమీద పెక్కు పరిశ్రమలలో లక్ష్యాలను సాధించడం లేక తగినంతగా పురోగతిని సాధించడం తథ్యం. అయితే మరి నిన్నటిలో మాదం అంచనా మేరకు పూర్తి ఫలితాలను సాధించడానికి గడువుకు మించి మరి రెండేండ్లవరకు పట్టవచ్చునని ప్లానింగ్ కమిషన్ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికాంతానికి 68 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంకాగా అది పాలుగవ ప్రణాళిక మూడవ సంవత్సర కాలానికి కాని సాధ్యపడదని తెలుస్తున్నది ప్రభుత్వరంగం మొత్తం పెట్టుబడులను 1225 కోట్లమేరకు పెంచాలనేది సంకల్పమే అయినా ప్రస్తుత పరిస్థితిప్రకారం 400 కోట్లమేరకు అది తగ్గవచ్చునని తెలుస్తున్నది. కొన్ని ప్రాజెక్టుల పురోగతి మందకొడిగా సాగడమే దానికి కారణం.

కొచ్చిన్‌లో నౌకానిర్మాణ క

అర్హులైనవారికే ఇళ్లు కేటాయించాలని రాష్ట్రాలకు సూచన

న్యూఢిల్లీ అక్టోబర్ 18

పారిశ్రామిక కార్మికుల గృహనిర్మాణ సహాయ పథకం కింద నిర్మించిన ఇళ్లలో ఖాళీగా వున్నవాటిని, అర్హులు కాని వారికి కేటాయించిన ఇళ్లనూ అర్హులైన కార్మికులకు వెంటనే కేటాయించాలని కేంద్ర నిర్మాణాలు గృహాలు పునరావాసకల్పన మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది లేని పక్షంలో ఆ ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి తీసుకున్న సొమ్మును తిరిగి యిచ్చివేయాలని రాష్ట్రాలకు తెలియచేశారు

ప్రవేశించడానికి సిద్ధంగా వున్న 98, 716 ఇళ్లలో 79 162 ఇళ్లు సుమారు నూటికి 8 వంతులు అర్హులైన కార్మికులకు కేటాయించారు. 14 802 ఇళ్లు నూటికి 15 వంతులు అనర్హులైన వారికి యిచ్చారు మరో 4,752 ఇళ్లు ఖాళీగా వున్నాయి

పరీక్షా కేంద్రం తెలియక విద్యార్థుల అవస్థ

హైదరాబాదు. అక్టోబర్ 18 (ఎ ఎన్ ఎస్)

హెచ్ ఎస్. సి పబ్లిక్ సెంటరి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులలో కొంతమంది మొదటిరోజు పరీక్షకు అక్టోబరు 15వ తేదీవాడు తమ పరీక్షా కేంద్రం కనుగొనడానికి చాలా శ్రమపడవలసి వచ్చింది ఈ పరీక్షా కేంద్రాన్ని తెలుసుకోలేకపోవటం చాలా కాలయాపన కూడా జరిగింది.

పరీక్ష రోజున కొంతమంది విద్యార్థులు తమ పరీక్షా కేంద్రమైన కాలేజీలోని ఎక్కువ పాఠశాలలు బహుశా సాధారణ ఉన్నత పాఠశాలవద్దకు పరీక్షా సమయానికి అరగంట ముందుగానే చేరారు వారి పరీక్షా కేంద్రం ముక్తరంజాహి రోడులోని గాంధీభవన్ పరిసరంలో ఉందని అక్కడివారు చెప్పడంతో వీరంతా అక్కడకు వెళ్ళారు కాని అక్కడి పాఠశాల పరీక్షా కేంద్రం కాదని తెలియడంతో ఆశ్చర్యపడినట్లైన ఈ విద్యార్థులు కాలంతో పరుగెడుతూ ఆ ప్రాంతంలోని అన్ని పాఠశాలలూ తిరిగి చివరకు తమ అసలైన పరీక్షా కేంద్రం కాచిగూడలోని ప్రభుత్వ కాలేజీ బహుశాఖ సాధారణ ఉన్నత పాఠశాల అని కనుగొన్నారు.

ముస్తాంగ్‌లో కస్టమ్స్ కార్యాలయాల లూటీ

ఖాట్మండూ, అక్టోబర్ 18

ముస్తాంగ్ లోని కస్టమ్స్ కార్యాలయాలలో కొద్దిరోజుల క్రింద లూటీ జరిగినట్టు ఒక స్థానిక పత్రిక వార్త ద్వారా తెలుస్తున్నది.

జాతి సమైక్యతకోసం

కన్యాకుమారి నుంచి న్యూఢిల్లీవరకు నిర్వహించబడుతున్న పదయాత్ర సందర్భంగా

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్‌లో

19-10-68, శనివారం సాయంత్రం 6 గంటలకు

బహిరంగ సభ జరుగును

వక్తలు * రాజ్ మోహన్ గాంధీ (మహాత్మాగాంధీ మనుమడు)
* కోన్ రాడ్ హాట్ : వెస్టిండీస్ క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్
* కాటిక్సిన్ : హాలీవుడ్ నటుడు అంటాని క్విన్ కుమార్తె
* వై శేశ్వరన్. నిజాం కళాశాల మాజీ లెక్చరరు
* పాల్ కోల్వెల్ : అమెరికన్ టెలివిజన్ నటుడు, మొదలైనవారు.

దసరా, దీపావళికి

ఆకర్షణీయమైన సరికొత్త స్టాకు

పెద్ద ఎత్తున ఇప్పుడే వచ్చినది

చీరెలు

చేనేత, కోయంబత్తూరు, బెంగుళూరు. సేలం, మధురై, గుంటూరు, రేయాన్, జార్జెట్ ఎంబ్రాయిడర్డు, నైలాన్ చికెన్ మొదలైనవి.

ఆధునిక సరికొత్త రకము

వూలన్ సూటింగుల 100% "ఐ.సి.ఐ" టెరీలీన్ సూటింగులు బుష్‌షర్టింగులు కాటన్ సూటింగులు, బుష్‌షర్టింగులు. పిల్లలకు, స్త్రీలకు ప్రింటెడ్ పాప్లిన్సు మరియు ట్వింకిల్ సాటిన్

సరసమైన ధరలో మీకునచ్చిన రకము ఎన్నుకోండి

గత 49 సంవత్సరాల నుంచి హైదరాబాదులోనున్న

మా ప్రదర్శనశాల

ఆర్. ఆర్. గోపాల్

క్లాత్ మర్చంట్స్

పద్దర్ గట్టి, ఫోన్: 41854 హైదరాబాద్

(స్థాపితము: 1914)

దసరా పండుగ సందర్భంగా రేపు మా షోరూము తెరిచి వుంటుంది

6 వ సంయుక్త వారం!

సహజానికి దీటులేని మనస్సుతో అత్యుత్తమ శిల్పాన్ని నిరూపించుకున్న మహాకవి కరుణామయ గాథ....

గోకుల్ ప్రొడక్షన్స్ వారి

శ్రీ తిరుపతమ్మకథ

ఎన్ టి రామారావు కృష్ణకుమారి గుమ్మడి, రాజసులోచన, హేమలత. సూర్యకాంతం, రమణారెడ్డి

నిర్మాత దర్శకత్వం

డి.కృష్ణమూర్తి బి.ఎస్.నారాయణ

సంగీతం

పామర్తి శంకరరావు

కమల్ రాజేశ్వర్ 3 వ వారం శ్రీరామా

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ఆటల సమయాలు: 2.30, 6.00, 9.30 —పూర్ణ రిలీజ్—

టిబెట్‌లో మరణాల పెరుగుదల

చైనా వైద్యులపట్ల టిబెటన్ల చిన్నచూపు

టిబెట్‌ను చైనా ఆక్రమించుకున్న తర్వాత అక్కడ మరణాల సంఖ్య పెరిగినదని పశ్చిమజర్మనీ పత్రికలలో ప్రచురించిన వార్తలను బట్టి తెలుస్తున్నది ప్రకృతివైద్యం, శస్త్రచికిత్సలలో నిపుణులైన టిబెటన్ వైద్యులు రోగులకు చికిత్సచేయరాదని చైనా ప్రభుత్వం నిషేధించడమే యిందుకు కారణమని చెపుతున్నారు.

బౌద్ధారామాలనుంచి వైద్యసహాయం జరగరాదని చైనా ఆంక్ష విధించడంలోని అంతరార్థం లామాయిజమ్ స్థానంలో కమ్యూనిజాన్ని ప్రవేశపెట్టాలన్న సంకల్పమే చైనా వైద్యులకు చికిత్స చేయడానికి అనుమతి వున్నది వారికి పరిపూర్ణమైన వైద్య శాస్త్రజ్ఞానం లేకపోవడంతో, టిబెటన్‌లకు వారిపై విశ్వాస లేదు

టిబెటన్‌ల పరిమిత ఫలితంగా మరణాలసంఖ్య పెరుగుతూ, టిబెటన్ లు స్వతంత్రంగా వున్నప్పటికంటె యిప్పుడే ఎక్కువ సంఖ్యగా వున్నారని పెకింగ్ చేసే ప్రచారానికి విరుద్ధంగా వున్నాయి.

పెకింగులో సహాయ రాయబారిగా శ్రీ మెహతానియామకం

బాన్, పశ్చిమజర్మనీ, అక్టోబర్ 18 (ఎ పి)

పశ్చిమజర్మనీలో భారత రాయబారిగా ఉన్న శ్రీ జె ఎస్ మెహతాను పెకింగులో రాయబారి స్థానికి సహాయ రాయబారిగా నియమించారు.

చైనాతో సరిహద్దు సమస్యను గురించి చర్చలు జరిపిన అధికార బృందమునకు శ్రీ మెహతా నాయకత్వం వహించారు.

(శ్రీ) మెహతా నివాసగృహంవద్ద నిన్నటిదినం జరిగిన పిడ్కిలి సభలో ప్రభుత్వ కార్యదర్శి, జర్మనీ-ఇండియా సొసైటీ సభ్యుడు శ్రీ మెహతా కు వెండితో చేసిన అతడ్డమును బహూకరించారు. ఛాన్సెలర్ డాక్టర్ లుడ్విగ్ ఎర్హార్డ్ స్వయరచనను శ్రీ మెహతాకు సమర్పించారు.

(శ్రీ) మెహతా బాన్‌నుండి అక్టోబర్ 26వ తేదీవాడు బయలుదేరుతారు ఆయన పెకింగ్‌కు వెళ్ళడానికి పూర్వం విమానంలో న్యూఢిల్లీకి వెడతారు.

భువనేశ్వర్ మహాసభ కాంగ్రెస్ చరిత్రలో ఒక ప్రధాన ఘట్టం

కమంగో వివరణ

కటక్, అక్టోబర్ 18 (యు ఎన్ ఐ.)

భువనేశ్వర్‌లో జరుగనున్న అఖిల భారత కాంగ్రెసు సమావేశం, ప్రాచీన కాంగ్రెస్ నుండి కాంగ్రెసు భావి స్వరూపానికి పరివర్తనమైన మలుపు అని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ విద్యానంద కమంగో ఇవ్వాళ యిక్కడి పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ఇంతవరకు కాంగ్రెసు విధానాలను పజలు యథాతథంగా ఆమోదిస్తున్నారని భావం కాంగ్రెసు సంస్థకు వుంది. కాని యిప్పుడు కొంత మార్పు కలిగింది అనేక విభిన్న దృక్పథాలు ఉత్పన్నమైనవి, కాబట్టి యిప్పుడు కాంగ్రెసు పార్టీ, తమ విధానాలలోని విశిష్టతను ప్రజలకు నచ్చచెప్పటానికి పటిష్ఠమైన చర్యలు తీసుకోవలసినవసరం అత్యావశ్యకమవుతుందని శ్రీ కమంగో అన్నారు

కామరాజ్ పథకానికి భువనేశ్వర్ సమావేశం వాండి ప్రస్తావన వంటిదని, ఈ పథకం యొక్క విశిష్టత 1967వ సంవత్సరపు జనరల్ ఎన్నికలలో ధృవీకరించబడుతుందని కేంద్ర మంత్రి చెప్పారు

పెట్టుబడి మార్కెటులోని మాంద్యగుణాన్ని గురించి, పారిశ్రామికోత్పత్తి ఆరు శాతము నుండి దాదాపు బాలుగు శాతమువరకు క్షీణించటాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. ద్రవ్యచలామణి పరిమాణాన్ని సరిగా నిర్ణయిస్తేనే తప్ప నిర్దుష్టమైన ఆర్థిక ప్లానింగు సంభవం కాదని ఆయన చెప్పారు.

అమెరికా, రష్యాలమధ్య చర్చలు కొనసాగాలి

పార్లమెంటులో జర్మనీ నూతన ఛాన్సలర్ ఎర్ హార్డ్ ప్రకటన

బాన్ అక్టోబరు, 18 (యాయిటర్)

ఉద్రిక్త పరిస్థితులను తొలగించే అవకాశాలు ఉన్నా లేకపోయినా అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు కొనసాగించాలని పశ్చిమ జర్మనీ నూతన ఛాన్సలర్ ప్రొఫెసర్ లుడ్విగ్ ఎర్ హార్డ్ పేర్కొన్నట్లు ప్రకటించారు.

జర్మనీ సమస్యను పరిష్కరించడానికి తూర్పు - పశ్చిమ రాజ్యాలమధ్య చర్చలు ఉపయోగించుకోవాలని పార్లమెంటులో చేసిన తన ప్రభుత్వ విధాన సంబంధమైన ప్రథమ ప్రకటనలో ఆయన అన్నారు

బెంగాల్‌లో బియ్యం సరఫరా పరిస్థితి మెరుగుదల

ముఖ్యమంత్రి శ్రీ సేన్ ప్రకటన

కలకత్తా అక్టోబర్ 18 (పి.టి ఐ)

ఇవ్వాళ ఉదయం కలకత్తాలో పరిసర ప్రాంతాలలోను బియ్యం పరిస్థితి సహజంగా వుందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి (శ్రీ) పి. సి. సేన్ యివ్వాళ యిక్కడ చెప్పారు.

కలకత్తా, హౌరా, 24 పరగణాల జిల్లాలలోను ఎక్కడ ఎలాంటి అస్వాభావిక సంఘటన జరిగినట్టు వర్తమానం చేరలేదని, అంగీకరించిన ప్రకారం మణుగు 1 కి రు. 95 లు వంతున బియ్యపు అమ్మకం జరిగిందని తెలుస్తోంది కోరిన పతిచోటా పోలీసురక్షణ ఏర్పాట్లు చేయబడినవి. గత రెండు దినాలనుండి బియ్యపు పాపులవద్ద పేర్పడిన పెద్ద "క్యూ"లు యిప్పుడు కనపడటంలేదు.

బియ్యపు చిల్లర వ్యాపారులకు సరఫరాలు లభిస్తున్నాయని, సరఫరాల బియ్యపుపాపులలోని అమ్మకం, మార్కెటులోని అమ్మకం సహజపద్ధతిలో సాగుతూందని శ్రీ సేన్ పత్రికా విలేకరులకు చెప్పారు. ప్రభుత్వం, యిదివరకే రాష్ట్రంలోని సరఫరాల పాపులసంఖ్యకు యింకా రెండువందలు చేర్చారు ఇప్పుడు ఈ రాష్ట్రంలో మొత్తం 12 200 పాపులు ఉన్నవి.

వర్షే పోమవారంనాటికి యిప్పుడు ఉన్న 85 లక్షల రేషన్ కార్డులకు బదులుగా 95లక్షలు ప్రజలకు రేషన్ కార్డులు యిస్తారు.

ఒరిస్సానుండి హామీచేయబడిన 10 వేలు టన్నుల సరఫరా వర్షే కొద్దిరోజులలో చేరవచ్చునని శ్రీ సేన్ చెప్పారు.

నిన్నటిదినం నగరంలోని అన్ని ప్రాంతాలలోను ముతక, మధ్యతరగతి బియ్యం అంగీకరించిన ధరల ప్రకారం రు 92లు రు 85లకు విక్రయిస్తున్నారు.

ఈ లోపల, పోలీసులు నిన్నటిదినం దుర్వ్యవహర్తలైన జరిపిన దాడిలో లెక్కలు కనపరచని 106 మణుగులు బియ్యం, 58 బస్తాలు చక్కెరను, ఒక టోకు వ్యాపారి పాపులో స్వాధీనపరచుకున్నారు, టోకు వ్యాపారిమణ్ణి, అతని వద్ద పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులను అరెస్టుచేశారు.

అహార ధాన్యముల ధరలు ప్రకటించని పేరాలికి, భారతరక్షణ నిబంధనల క్రింద బుర్రాబజార్ ప్రాంతంలో ఇద్దరు బియ్యపు వర్తకులను అరెస్టు చేశారు.

పోలీసులు, నగరంలోని వివిధ ప్రాంతాలలో కొన్ని పాపుల వద్ద దాదాపు 800 పౌరుల పాలపొడిని స్వాధీనపరచుకున్నారు. ఇంకా యిద్దరిని పోలీసు అరెస్టుచేశారు.

బ్రిటిషు మంత్రులతో శ్రీ భుట్టో సంభాషణలు

లండన్, అక్టోబర్ 18 (ఎ.పి.)

బ్రిటిషు ప్రభుత్వ ఆహ్వానాన్ని పురస్కరించుకొని యిక్కడికి వచ్చిన పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జెడ్. ఎ భుట్టో ఉన్నత స్థాయిలోని నలుగురు బ్రిటిషు మంత్రులను కలుసుకుని సమాలోచనలు జరిపారు.

(శ్రీ) భుట్టో నిన్నటిదినం మొదటగా ఆర్థికమంత్రి (శ్రీ) రెజినాల్డ్ మాడ్లింగును అటుపిమ్మట ఆక్స్‌ఫోర్డు బ్రిటిషు ప్రధాని (శ్రీ) రిచర్డ్ ఎ బట్లర్‌ను కలుసుకున్నారు ఆ పిమ్మట ఆయన, రక్షణ మంత్రి (శ్రీ) పీటర్ థార్నికాఫ్ట్, కాలోనియల్ కార్యదర్శి (శ్రీ) డంకన్ శాండిస్‌ను కలుసుకొని సంభాషించారు.

ఈ సమావేశములు సాధారణమైక సౌజన్య సందర్శనములని, వీటిలో ఏ ప్రత్యేక విషయాలను గురించి చర్చించలేదని తెలుపబడింది.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36. Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

అస్సాం త్రిపురాలనుండి ముస్లిముల పంపివేత సమస్య

పాకిస్తాన్ సమితికి నివేదించవచ్చునట

ఢాకా, అక్టోబర్ 18

అస్సాం, త్రిపుర రాష్ట్రాలనుండి ముస్లిముల పంపివేత సమస్యనుసమితికి నివేదించే విషయాన్ని పాకిస్తాన్ యోచిస్తున్నదని తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అబ్దుల్ మోమెన్ ఖాన్ నేడు అక్కడ అన్నారు. లేక్ ప్రజాస్వామ్యముల పథంలో ప్రవర్తిస్తూ ఆయన పై విధంగా అన్నారు

శ్రీయస్. కుమారస్వామి

హైదరాబాదు అక్టోబర్ 18

హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ కార్యాలయ కార్యదర్శి (శ్రీ) ఎస్. కుమారస్వామి అఖిలభారత హ్యాండ్లూమ్ ఫాబ్రిక్స్ మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యుడు కేంద్ర ప్రభుత్వ చేనేత వస్త్ర ఎగుమతి పథకం క్రింద తూర్పు ఆఫ్రికాలోని కైరోలోని కమర్షియల్ టూవెలర్‌గా నియమించబడినారు. (శ్రీ) యస్. కుమారస్వామి బొంబాయిలో ఇండియాలోని ఇతర చేనేత వస్త్రోత్పత్తి కేంద్రంలో ఒకటి రెండు మాసాలు పర్యటించిన అనంతరం వీరు కైరోలోని పై పదవిలో చేరి భారతదేశం నుండి చేనేత వస్త్రాల ఎగుమతికి కృషి చేస్తారు.

ఈ సందర్భంలో కేంద్రసంఘ కార్యకర్తల పక్షంగా ఈనెల 18వ తేదీన శ్రీకుమారస్వామికి వీడ్కోలు సభ్యాసం కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు (శ్రీ) చెన్నా జ్ఞానోభా అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి (శ్రీ) పి. శకయ్య పంతులు ఈ సమావేశాన్ని ప్రారంభించారు. (శ్రీ) మాణిక్ రావు చిల్వేరి కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు (శ్రీ) మహేంద్రకర్, (శ్రీ) వి వెంకటయ్య (శ్రీ) వి రంగారావు, (శ్రీ) అర్. రామస్వామి తదితరులు (శ్రీ) కుమారస్వామి ప్రతిభావిశేషాలను వారి కుటుంబ విశిష్టతను పశంసించారు. కార్యకర్తల పక్షంగా వారికి పుష్పమాలలతో కానుకలతో సత్కారం జరిగినతరువాత (శ్రీ) కుమారస్వామి ఉచిత రీతిన సమాధానమిస్తూ ధన్యవాదములు తెలిపినారు. తదనంతరం అల్పాహార విందుతో కార్యక్రమం ముగిసింది.

ఆర్ట్సుకాలేజిలో ఉపన్యాసాలు

హైదరాబాద్, అక్టోబర్ 18

ఉస్మానియా ఆర్ట్సు కళాశాల తెలుగు సారస్వత సమితి అధ్వర్యములో ఈనెల 16, 18 తేదీలలో రెండు సమావేశాలు జరిగాయి 15వ తేదీన శ్రీఓరుగంటి నరసింహయోగి భగవద్గీత విషయమై ప్రసంగించారు సమితి నిర్వాహకులు ఎస్ వి రామారావు శ్రీ నరసింహయోగిని సభకు పరిచయం చేశారు కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

16వ తేదీన "శివసింహా" అవధాన ప్రవీణ శ్రీ పోకూరి కాళిపతి అవధానికి సత్కారం జరిగింది. ఎస్. వి. రామారావు పరిచయ వాక్యాలతో సభ ఆరంభమైంది తాము ప్రాసిన కావ్యములనుంచి పద్యాలు వారి నిరోష్ఠ్యము, శుద్ధాంధ్రము, అచలదివ్యాక్షర ముక్కగు ప్రక్రియలకి చెందిన పద్యములు చదివి వివరించారు. ఆశుకవితా ప్రదర్శన గూడా కాంచి సభికులను అలరించారు. సమితి పక్షమున వారికి 50 రూపాయల పారితోషికము సమర్పింపబడినది.

మణిపూర్ సర్కిల్‌లో ముగురు నాగా విద్రోహుల వధ

ఇంఫాల్ (మణిపూర్) అక్టోబరు 18 (పి. టి. ఐ)

అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఒక గస్తీదళానికి, ప్రత్యేకంగా విద్రోహులకు మణిపూర్ సర్కిల్ లోని మాహోమారమ్ సమీపంలోని ఆరుబివద్ద గత బుధవారం వాడు జరిగిన సంఘర్షణలో మిలిటరీ దుస్తులలో ఉన్న ముగురు నాగా విద్రోహులు చనిపోయినట్లు నేడిక్కడ అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

అనేక ఆయుధాలు, మందుగుండు కూడా స్వాధీనపరచుకున్నారు,

దెందులూరు సమితిలో నాటికా రచనల పోటీ

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు అక్టోబర్ 18

దెందులూరు బ్లాకు పంచాయితీ సమితి దేశరక్షణ కమిటీ నిర్వహించిన రచనల పోటీ యందు నాటికా రచనల పోటీకి 47 మంది రచయితలనుండి రచనలు వచ్చినవి అందులో ఏ ఒక్కటి ప్రథమ శ్రేణికి రానందున జడ్జీలు ఈదిగువ నదహరించిన రచయితలకు పోస్టాపాక బహుమతులు యివ్వవలసినదిగా సిఫార్సుచేశారు. ఈ దిగువ పేర్కొన్న నాటికారచయితలు ముగ్గురికి ఒక్కొక్కరికి మాట వదహారు రూపాయలు చొప్పున బహుమతులు ప్రకటించడమైనది.

"పిలుపు" (శ్రీ) కర్రి వెంకటరంగారెడ్డి మహేంద్రవాడ (P O. Via అవనిగడ్డ.

"విజయమో వీరస్వర్గమో" (శ్రీ) సత్య శ్రీధర్ పెంటపాటి సత్యనారాయణ 12వ వార్డు గుడివాడ.

"భరత పుత్రుడు" (శ్రీ) వి. యస్. ప్రకాశరావు c/o దుర్గా సత్యనారాయణ తణుకు.

నోటీసు

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ వారు, తమ పాత్రదకులైన పెప్స్ దగు మాత్రలు, జామ్‌బక్ అయింటుమెంట్‌లకు దాదా అండ్ కంపెనీవారు డిస్ట్రిబ్యూషనును 1968 సెప్టెంబరు 30వ తేదీనుంచి తమ తట తామే వదులుకున్నారని విచారపూర్వకంగా ప్రకటిస్తున్నారు.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా)

ప్రయివేట్ లిమిటెడ్

దసరాకు

సరికొత్త స్టాకు ఇప్పుడే వచ్చింది

గద్వాల చందేరి కలాంకారీ చేనేత పోస్టర్

చీరలు

* టెరిలీన్ * టెరివూల్
* వులన్ * రేయాన్

సూటింగులు

మేలిరకాలలోపం మా వద్దకు నిచ్చెయండి

అక్బర్ బ్రదర్స్

అబిడ్ రోడ్, హైదరాబాద్, ఫోన్ : 35418

రేపు మా షోరూము తెరిచివుంటుంది.

రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

నిర్మాతలు: శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం

దర్శకత్వం: కె. కామేశ్వరరావు. బి. ఏ.,

బసంత్ హైదరాబాద్ | అంజలి సికింద్రాబాద్ | శ్రీరామా వరంగల్

రోజు 4 ఆటలు: 11.00. 2-30. 6-15, 9-30

రెండు థియేటర్లలో ఎడ్వాన్సు బుకింగు గలదు

—నవయుగ—

రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ సమర్పించు

గౌతమబుద్ధ-గయోపాఖ్యానం

19-10-63-సా॥ 6-30కు-21-10-63

సుప్రసిద్ధ పీసపాటి నరసింహమూర్తి టూర్పిచే

రవీంద్రభారతిలో

ప్రదర్శించబడును

ప్రవేశ రుసుములు: ఒక నాటకానికి రు. 6, 4, 3, 1-50

రెండు నాటకాలకు రు. 10, 7, 5 (సీజన్ టికెట్)

4 వ తరగతికి సీజన్ టిక్కెట్టు లేవు.

టిక్కెట్లు దొరుకు చోట్లు (1) రాణిగంజ్ బస్ షెల్టర్ (2) సికింద్రాబాద్ సేవన్ (ఎ. పి. ఎస్ ఆర్ టి. సి.), (3) సిటీ బస్, స్టేషన్, (4) గోపి హోటల్, (5) రవీంద్ర భారతి. ప్రదర్శనానంతరం సికింద్రాబాద్‌కు, చిక్కడపల్లికి, విద్యానగర్‌కు, మామూలు రేటుపైనే బస్సుల గలవు.